TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

**విలేకరులు కావలెను**

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567 9490617666

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 01 VOLUME : 01 | సంచిక : 75 ISSUE NO : 75 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు CHIEF EDITOR : CHINNABABU | సోమవారం, ఆగష్టు 18 2025 Monday,August,18,2025 | పేజీలు : 8 PAGES : 8 | వెల : రూ. 4 /- RS : 4 /-

## ‘ఓట్ల చోరీ’ ఆరోపణలు..



**- ఖండించిన చీఫ్ ఎలెక్షన్ కమీషనర్..**

**న్యూఢిల్లీ ఆగస్టు 17:** ఇటీవల జరిగిన పలు అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదివారం మిగతా2లో...

## అభివృద్ధిని చూసి కొందరు తట్టుకోలేకపోతున్నారు

**- ప్రధాని మోదీ**



**న్యూఢిల్లీ ఆగస్టు 17:** నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లో దాదాపు రూ.11వేల కోట్ల విలువైన రెండు కీలకమైన జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతికి అంకితం చేశారు. వీటిలో ఢిల్లీ సెక్షన్‌లోని ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్-2 ఉన్నాయి. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ఢిల్లీ, హర్యానా ముఖ్యమంత్రులు రేఖ గుప్తా, నయాబ్ సింగ్ సైనీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని ముండ్కాలో రోడ్ షో నిర్వహించారు. ఢిల్లీకి ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ కనెక్టివిటీ లభించనున్నది. కొత్త ఎక్స్‌ప్రెస్‌వే నుంచి ప్రతి ఒక్కరూ ప్రయోజనం పొందనున్నది. ఈ సందర్భంగా బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఈ రోడ్లు ప్రయాణాన్ని సులభతరం చేయడంతో పాటు ఎన్‌సీఆర్ అభివృద్ధికి కొత్త ఊపునిస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఢిల్లీ చుట్టూ బీజేపీ ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు. ఇది మనకే ప్రజల ఆశీర్వాదాలు ఉన్నాయని చూపిస్తుందని.. కొందరు దీన్ని తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. వారంతా ప్రజలకు దూరంగా ఉన్నారన్నారు. ఎక్స్‌ప్రెస్‌వే పేరు ద్వారక అని.. మిగతా2లో...

## ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్



**న్యూఢిల్లీ ఆగస్టు 17:** ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ పేరు ఖరారైంది. ఈ మేరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అధికారికంగా ప్రకటించారు. ఈ క్రమంలో ఆయన ఉప రాష్ట్రపతి ఎన్నికకు నామినేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్ దాఖలుకు చివరి తేదీ ఈ నెల 21.1957 మే 4వ తేదీన జన్మించిన సీపీ రాధాకృష్ణన్.. తమిళనాడులోని కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి రెండు సార్లు బీజేపీ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా సేవలందించారు. 2016 నుంచి 2019 వరకు ఆలిండియా కాయర్ బోర్డు చైర్మన్‌గా పని చేశారు. 2023 ఫిబ్రవరి 18 నుంచి జార?ండ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. గతంలో తెలంగాణతో పాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ ఆయన అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డికి ఓయూ ఆహ్వానం


**- ఈనెల 21న పలు కార్యక్రమాలకు హాజరు**

**హైదరాబాద్ ఆగస్టు 17:** ఉస్మానియా యూనివర్సిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాలకు హాజరు మిగతా2లో...

## పేదల ఓటు అధికారాన్ని వారికి దూరం కానివ్వం : రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ ఆగస్టు 17:** ఎన్నికల సంఘాన్ని లక్ష్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన ఆరోపణలను తీవ్రం చేశారు. ఓట్ల విషయంలో బీజేపీతో కలిసి ఈసీ అవకతవకలకు పాల్పడుతున్నట్లు యావత్ దేశానికి తెలిసిందన్నారు. బీహార్‌లోని ససారం నగరంలో ‘ఓటర్ అధికార్ యాత్ర’ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఓటర్ల జాబితా ‘ప్రత్యేక సమగ్ర సవరణ’ పేరిట బీహార్‌లో ఓట్ల తొలగింపు, చేర్పుల లాంటి కుట్రలకు తెరలేపారని ఆరోపించారు.‘ఇండియా’ కూటమి దీనికి అనుమతించబోదని, పేదల ఓటు మిగతా2లో...



## లైసెన్స్‌డ్ సర్వేయర్లకు రేపట్నుంచి శిక్షణ: పొంగులేటి

**హైదరాబాద్ ఆగస్టు 17:** లైసెన్స్‌డ్ సర్వేయర్లకు రేపటి నుంచి రెండో విడత శిక్షణ ఉంటుందని మంత్రి పొంగులేటి తెలిపారు. లైసెన్స్‌డ్ మిగతా2లో...

## ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదు..

**రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్నదే రేవంత్ ఆకాంక్ష : కేటీఆర్**



**హైదరాబాద్ ఆగస్టు 17:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పదే పదే చెబుతున్న ఊహాజనిత ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదని, తన కుటుంబ సభ్యుల ప్రయోజనాల కోసం హైదరాబాద్ ఫార్మాసిటీ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్న రేవంత్ రెడ్డి ఆకాంక్ష నెరవేరదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. తెలంగాణ ఫార్మా సిటీ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి విజన్ లేని నాయకుడని, ఆయన తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రజాధనం వృథా అవుతోందన్నారు. ఫార్మా సిటీ కోసం భూములిచ్చిన రైతులు మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫార్మా సిటీ ప్రాజెక్టును రద్దు చేసి, దాని స్థానంలో మిగతా2లో...

## యమునా నదికి భారీ వరద.. ఢిల్లీలో డేంజర్ బెల్స్..!



**న్యూఢిల్లీ ఆగస్టు 17:** దేశవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు నగర ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఇప్పటికే హైదరాబాద్, ముంబైలో చినుకు పడితే చాలు వాహనదారులు, లోతట్టు కాలనీ వాసులు నరకయాతన అనుభవిస్తున్నారు. తాజాగా ఢిల్లీ కూడా వరద ముప్పును ఎదుర్కొంటోంది. యమునా నది మరో రెండు రోజుల్లో ఉగ్రరూపం దాల్చ నుండడమే అందుకు కారణం. అప్రమత్త మైన ఢిల్లీ ప్రభుత్వం ప్రజలకు ఆదివారం ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది. హర్యానాలోని హత్ని కుంద్ బ్యారేజ్ నుంచి నీటిని విడుదల చేయడంతో యమునా నిండుకుండలా మారింది. ఆదివారం ఉదయం 1.76లక్షల క్యూసెక్కుల నీరు యమునాకు చేరింది. ఇదే విధంగా వరద నీరు వస్తే.. సోమ, మంగళవారం ఉదయం 2 గంటల నాటికి నదిలో 206 మీటర్ల మేర నీరు చేరను ందని వరద నియంత్రణ విభాగం తెలిపింది.

## ఎల్లంపల్లి మోటార్లు మేము ఆన్ చేయాలా? మీరు చేస్తారా?: హరీష్ రావు



**హైదరాబాద్ ఆగస్టు 17:** ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీ వరద వస్తుందని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు గెట్లు ఎత్తి నీటిని వృథా చేస్తున్నారని, 60 వేల క్యూసెక్కుల వరదను సముద్రంలోకి వదులుతున్నారని దుయ్యబట్టారు. ఆదివారం సిద్ధిపేటలో హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. మిగతా2లో...

## మూడురోజులు తెలంగాణలో అతిభారీ వర్షాలు..

**- రెడ్ అలెర్ట్ జారీ చేసిన వాతావరణశాఖ..!**



**హైదరాబాద్ ఆగస్టు 17:** తెలంగాణలో గతవారం రోజుల నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్షాలకు వరదలు పోటెత్తాయి. మిగతా2లో...

## ఏడుపాయల ఆలయం జలదిగ్బంధం



**హైదరాబాద్ ఆగస్టు 17:** ఇటీవల కురిసిన భారీవర్షాల కారణంగా సింగూ రు ప్రాజెక్టు నుంచి 5 గేట్లు ఎత్తి 50వేల క్యూసె క్కుల నీటిని విడుదల చేయడంతో మంజీరా నది ఉగ్రరూపం దాల్చింది. దీంతో మెదక్ జిల్లా నాగ్సాన్‌పల్లి గ్రామ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వనదుర్గా భవాని మాత ఆలయం గత నాలుగు రోజులుగా పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకుంది. ఆదివారం నాటికి నదిలో నీటి ప్రవాహం మరింత పెరిగి, ఏడుపాయల గుండా పొంగిపొర్లడంతో ఆలయం పూర్తిగా నీట మునిగింది. ప్రధాన ఆలయం లోపలికి వరద నీరు చేరింది. భక్తులు దర్శనం చేసుకోవడానికి వీలు లేకపోవడంతో అధికారులు తాత్కాలికంగా ఆలయాన్ని మూసివేశారు. ప్రస్తుతం భక్తులు ఆలయ మిగతా2లో...

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 75
Monday,august,18,2025
సోమవారం,
ఆగష్టు 18, 2025
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# 'ఓట్ల చోరీ' ఆరోపణలు..

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన ఎన్నికల కమీషనర్ జ్ఞానేష్ కుమార్ ఖండించారు. ఎన్నికల సంఘానికి ఎలాంటి భేదభావాలు ఉండవని, అన్ని పార్టీలను సమానంగా చూస్తామని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ సంస్థలను అవమానించడం సరికాదన్నారు. ఓటరు జాబితాను బూత్ లెవల్‌లోనే ప్రతి పార్టీ చూసుకుంటుందని పేర్కొన్నారు. సంస్కరణల్లో భాగంగానే ఓటరు జాబితాను సవరిస్తున్నట్లు స్పష్టం చేశారు.18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు ఉంటుందని.. పౌరుల మధ్య ఇసి వివక్ష చూపదు అని అన్నారు. చట్టాలను ఇసి ఎప్పుడూ గౌరవిస్తుందని తెలిపారు. బిహార్‌లో ఓటరు జాబితా సమగ్ర సవరణలో ఓట్లు తొలగిస్తే అభ్యంతరాలు చెప్పవచ్చు అని.. సర్‌లో అన్నీ రాజకీయ పార్టీలను భాగస్వామ్యం చేస్తామన్నారు. అబద్ధపు ప్రచారాలను పట్టించుకోమని.. ప్రతిపక్షాలు ఓటర్లను తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నిక ప్రక్రియలో లోపాలున్నా ప్రతిపక్షాలు అభ్యంతరాలు తెలుపవచ్చని సూచించారు.

## అభివృద్ధిని చూసి కొందరు తట్టుకోలేకపోతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమం జరుగుతున్న ప్రదేశం రోహిణి అని, జన్మాష్టమి ఆనందం అని, యాదృచ్ఛికంగా ద్వారకాధీశ భూమి నుంచి వచ్చానని మోదీ పేర్కొన్నారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా.. నేడు దేశ రాజధాని ఢిల్లీ దేశంలో జరుగుతున్న అభివృద్ధి విప్లవాన్ని చూస్తోంది. కొద్దిసేపటి క్రితం ఢిల్లీ ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్‌తో అనుసంధానంతో ఢిల్లీ, గురుగ్రామ్, ఎన్‌సీఆర్ ప్రజల సౌకర్యాన్ని పెంచుతుందని.. ప్రతి ఒక్కరి సమయం ఆదా అవుతుందన్నారు. మన వ్యాపారులు, వ్యాపారవేత్తలు, రైతులు ప్రత్యేక ప్రయోజనాలను పొందబోతుందన్నారు. ప్రపంచం భారతదేశాన్ని చూసినప్పుడు.. మూల్యాంకనం చేసిన సమయంలో మొదటి దృష్టి మన రాజధాని ఢిల్లీపై పడుతుందన్నారు. మనం ఢిల్లీని అభివృద్ధి నమూనాగా మార్చాలని పిలుపునిచ్చారు. ఢిల్లీని గొప్ప నగరంగా మార్చడానికి మనం చేపట్టిన పని నిరంతరం కొనసాగుతోందన్నారు.నేటికీ మనమందరం దీనికి సాక్షులమని.. అది ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ అయినా ఈ రెండు రోడ్లు అద్భుతంగా నిర్మించినట్లు పేర్కొన్నారు. పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్‌వే తర్వాత.. ఇప్పుడు అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్ ఢిల్లీకి చాలా సహాయపడుతుందన్నారు. అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్‌కు మరో ప్రత్యేకత ఉందని.. ఇది ఢిల్లీని చెత్త నుంచి విముక్తి చేయడంలో సహాయపడుతుందన్నారు. అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్‌ను తయారు చేయడంలో లక్షల టన్నుల చెత్తను ఉపయోగించారని.. వ్యర్థ పదార్థాలను రోడ్డు తయారీలో ఉపయోగించారన్నారు. రేఖ గుప్తా నాయకత్వంలోని ఢిల్లీ బీజేపీ ప్రభుత్వం యమునను శుభ్రపరిచే పనిలో నిరంతరం నిమగ్నమై ఉండడంపై సంతోషంగా ఉన్నానని ప్రధాని మోదీ అన్నారు. ఈ సమయంలో యమునా నది నుంచి 16 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించారని.. ఢిల్లీలో చాలా తక్కువ సమయంలో 650 దేవి ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభమయ్యాయన్నారు. భవిష్యత్తులో ఈ ఎలక్ట్రిక్ బస్సులు సుమారు 2వేల సంఖ్యను దాటుతాయని.. గ్రీన్ ఢిల్లీ - క్లీన్ ఢిల్లీ మంత్రాన్ని మరింత బలపరుస్తుందన్నారు. దేశంలోనే మొదటి ఎనిమిది లైన్ల అర్బన్ ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్‌వే అయిన ఈ ప్రాజెక్టు ఢిల్లీ-గురుగ్రామ్ మధ్య ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. 10.1 కిలోమీటర్ల మార్గాన్ని రూ.5,360 కోట్లతో నిర్మించారు. ఈ మార్గం యశోభూమి, ఢిల్లీ మెట్రో బ్లూ, ఆరెంజ్ లైన్లకు, రాబోయే బిజ్వాసన్ రైల్వే స్టేషన్‌కు అనుసంధాస్తుంది. గతేడాది మార్చిలో ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేలోని 19 కిలోమీటర్ల హర్యానా విభాగాన్ని ప్రధాని ప్రారంభించారు. తాజాగా ఢిల్లీ విభాగం సైతం అందుబాటులోకి వచ్చింది. దాంతో గురుగ్రామ్ నుంచి ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు కేవలం 20 నిమిషాల్లో చేసే అవకాశం ఉంటుంది. ఇక రూ.5,580 కోట్ల వ్యయంతో నిర్మించిన UER-II ప్రాజెక్టు ఢిల్లీకి మూడో రింగ్ రోడ్‌గా పని చేయనున్నది. ఢిల్లీ, సోనిపట్, బహదూర్‌గఢ్ వంటి నగరాలను కలుపుతోంది. అలీపూర్ నుంచి డిచాన్ కలాన్ వరకు నిర్మించారు. నిర్మాణానికి ఘాజీపూర్ ల్యాండ్‌ఫిల్ నుండి సేకరించిన రెండు మిలియన్ టన్నుల వ్యర్థాలను ఉపయోగించడం విశేషం.

## పేదల ఓటు అధికారాన్ని వారికి దూరం కానివ్వం : రాహుల్‌గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

అధికారాన్ని వారి నుంచి దూరం కానివ్వబోదని అన్నారు. దేశవ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు చోరీకి గురవుతున్నాయని ఆరోపించారు. మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' కూట మి సత్తా చాటిందని, అసెంబ్లీ ఎన్నికల్లోనూ తమదే విజయమనే అంచనాలు వెలువడ్డాయని, కానీ నాలుగు నెలల్లోనే కోటి మంది ఓటర్లు వచ్చి చేరడంతో బీజేపీ కూటమి గెలిచిందని వెల్లడిం చారు. ఎక్కడైతే ఓట్లు పెరిగాయో అక్కడ కాషాయ పార్టీ గెలిచిందని రాహుల్‌గాంధీ చెప్పారు. ఈసీ ఏం చేస్తోందో ఇప్పుడు అందరికీ తెలిసిందని అన్నారు. ఓట్ల చోరీ ఆరోపణలపై ఎన్నికల సంఘం తన నుంచి అఫిడవిట్ కోరిందని, బీజేపీ నేతలూ అదేవిధమైన వాదనలు చేస్తే ఆ ప్రస్తావనే తీసుకురా లేదని తెలిపారు.బీజేపీ, ఆరెస్సెస్‌లు రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు యత్నిస్తున్నాయని రాహుల్‌గాంధీ ఆరోపించారు.

## లైసెన్స్‌డ్ సర్వేయర్లకు రేపట్నుంచి శిక్షణ: పొంగులేటి

(మొదటి పేజీ తరువాయి)

సర్వేయర్లకు 23 జిల్లా కేంద్రాల్లో రేపట్నుంచి శిక్షణ ఇస్తామని ప్రకటించారు. ఆదివారం మంత్రి మీడియాతో మాట్లాడారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్షలు జరిపారు. అభ్యర్థులు ఆయా జిల్లాల్లో సోమవారం ఉదయం పది గంటల లోపు రిపోర్ట్ చేయాలని సూచించారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలు అక్టోబర్ 2 నాటికి అందుబాటులోకి వస్తారని పొంగులేటి వివరించారు.

# మూడురోజులు తెలంగాణలో అతిభారీ వర్షాలు..

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే వర్షాలకు పలు జిల్లాలు అతలాకుతలమయ్యాయి. ఈ క్రమంలో వాతావరణశాఖ కీలక హెచ్చరికలు చేసింది. రాగల మూడురోజులు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని జిల్లాలకు రెడ్ అలెర్ట్, మరికొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదివారం కొత్తగూడెం, హన్మకొండ, మహబూబాబాద్, ములుగు, వరంగల్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.ఈ నేపథ్యంలో ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్ చేసింది వాతావరణశాఖ. ఆదిలాబాద్, జనగాం, భూపాలపల్లి, ఖమ్మం, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, సిద్దిపేట, సూర్యాపేట జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, మెదక్, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, వికారాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కొనసాగుతాయని చెప్పింది. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, జనగాం, ఖమ్మం, మహబూబాబాద్, ములుగు, సిద్దిపేట, వరంగల్ జిల్లాల్లో అతిభారీ వర్షాలుంటాయని తెలిపింది.ఆదిలాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, ఆసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొంది.

# సీఎం రేవంత్ రెడ్డికి ఓయూ ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)


కావాలంటూ ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫె సర్ కుమార్ మొలుగరం, ఆర్ట్స్ కా లేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి కాశీం ఆ దివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ రేవంత్ రెడ్డిని ఆయన ని వాసంలో కలిసి ఆగస్ట్ 21నఓయూలో జరిగే కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా రావాలని ఆహ్వానం పలికారు.ఓయూలో రూ. 80 కోట్ల వ్యయంతో నిర్మాణమై 1200 మంది విద్యా ర్థులకు వసతి కల్పించే రెండు హాస్ట ల్స్ ను ప్రారంభించి, గిరిజన సంక్షే మం శాఖ ఆర్థిక సహాయంతో మరో 300 మంది విద్యార్థులకు వసతి క ల్పించే రెండు కొత్త హాస్టల్స్ నిర్మా ణానికి శంకుస్థాపన కార్యక్రమం సీ ఎం చేతులమీదుగా జరుగనున్నది. ఇప్పటికే ఓయూలో ఉన్న 25 హాస్ట ళ్లలో 7223 మంది విద్యార్థులకు వసతి ఉండగా సీఎం చేతుల మీదు గా ప్రారంభించే హాస్టల్స్ అదనపు వసతిని సమకూర్చనున్నాయి. ఇదే కార్యక్రమంలో దాదాపు 10 కోట్ల నిధులతో డిజిటల్ లైబ్రరీ రీడింగ్‌రూం పనులకు కూడా సీఎం ప్రారం భించనున్నారు. అదే రోజు ఓయూ లో ఉన్న టాగూర్ ఆడిటోరియంలో వెయ్యి మంది ప్రొఫెసర్లను, విద్యా ర్థులను ఉద్దేశించి " తెలంగాణ వి ద్యా రంగంలో రావాల్సిన మార్పు లు ప్రభుత్వ ప్రణాళిక" అనే విష యం మీద సీఎం ప్రసంగించను న్నారు. ఈ కార్యక్రమంలో తెలంగా ణ మంత్రులు పొన్నం ప్రభాకర్, అ డ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొంటారు. ఇరవై ఏళ్ల కాలంలో ఓయూలోకి ముఖ్యమంత్రి హోదాలో వచ్చి ప్ర సంగించనున్న తొలి సీఎం రేవంత్ రెడ్డి అని వారు తెలిపారు. "సీఎం రీసెర్చ్ ఫెలో షిప్ " తో పాటు విదేశీ పర్య టనకు వెళ్లే విద్యార్థులకు ఆర్థిక స హాయాన్ని అందించే పథకాన్ని సీ ఎం చేతుల మీదుగా ప్రారంభించను న్నామని వీసీ తెలిపారు.

# ఫ్యూచర్ సిటీకి భవిష్యత్తు లేదు..

(మొదటి పేజీ తరువాయి)

ఫ్యూచర్ సిటీ అనే అవాస్తవ, ఊహాజనిత ప్రాజెక్టును ప్రవేశపెట్టారని దుయ్యబట్టారు.ఇది నిర్లక్ష్య నాయకుడు రాష్ట్రాన్ని పాలిస్తే ఏమవుతుందో దానికి ఫ్యూచర్ సిటీ ప్రచారం ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం.. ఒక నిర్దిష్ట ప్రజా ప్రయోజనం కోసం సేకరించిన భూమిని ఇతరుల ప్రయోజనం కోసం రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు మళ్లించడం సాధ్యం కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ చట్టాన్ని ఉటంకిస్తూ తాను రెండేళ్ల క్రితమే అసెంబ్లీలో ఈ విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించానని గుర్తుచేశారు. అయినా, రేవంత్ ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు పీఆర్ కోసం ఖర్చు చేసి, ఇప్పుడు తీవ్రమైన న్యాయపరమైన అడ్డంకులను ఎదుర్కొంటోందని, చివరికి అధికారులు కూడా దీన్ని అంగీకరిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 56 గ్రామాల పరిధిలో హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం 20వేల ఎకరాలతో ప్రతిపాదనలను తయారు చేసిందని.. స్థానిక రైతులు రాష్ట్ర ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి వచ్చి తమ భూములను హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం ఇచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు. కొంతమంది తమ భూములు ఇవ్వడంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తే కాంగ్రెస్ మాత్రం అధికారంలోకి రాగానే హైదరాబాద్ ఫార్మాసిటీ కోసం సేకరించిన ప్రతి ఎకరాన్ని తిరిగి రైతన్నలకు ఇస్తామని హామీలు ఇచ్చి, ఇప్పుడు రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు స్నేహితుల కోసం అవే భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ వారిని నిండా మోసం చేసిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతన్నలు ఫార్మా కంపెనీల కోసం కేటాయించిన భూముల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్మా సిటీ ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం కోట్లాది రూపాయల ప్రజా ధనంతో మౌలిక వసతుల కల్పనను ప్రారంభించినా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం దానిని పక్కనపెట్టి, ఇప్పుడు ఫ్యూచర్ సిటీ పేరుతో భూములను అక్రమంగా రియల్ ఎస్టేట్‌కు మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ చర్యలు ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయని, దాంతో ప్రజలు, ముఖ్యంగా రైతులు నష్టపోతారని కేటీఆర్ హెచ్చరించారు. ఈ మొత్తం వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజలకు, రైతులకు స్పష్టత ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాడుతుందని హెచ్చరించారు.

# శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులకు భారీగా వరద..!



**హైదరాబాద్ ఆగస్టు 17:** కృష్ణా ప్రాజెక్టులకు వరద కొనసాగుతున్నది. నదీ పరీవాహక ప్రాంతాలతో పాటు ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండడంతో వరద పోటెత్తుతున్నది. శ్రీశైలం జలాశయానికి భారీగా వరద వస్తుండడంతో అధికారులు మూడు గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. శ్రీశైలం జలాశయం నుంచి ప్రస్తుతం 79,269 క్యూసెక్కుల వరద సాగర్ వైపు వెళ్తున్నది. జూరాల, సుంకేశుల నుంచి ప్రాజెక్టుకు 1,18,410 క్యూసెక్కుల వరద వస్తుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 881.4 అడుగుల మేర నీరు ఉంది. పూరిస్థాయినీటి నిల్వ సామర్థ్యం 215.8 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 195.6 టీఎంసీలు నీరు నిల్వ ఉంది.శ్రీశైలం, కుడి, ఎడమ గట్టుల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. రెండు జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ద్వారా 65,807 క్యూసెక్కుల వరద కిందకు వెళ్తోంది. ఇదిలా ఉండగా.. నల్గొండ జిల్లాలోని నాగార్జున సాగర్‌కు సైతం వరద వచ్చి చేరుతున్నది. దాంతో అధికారులు 22 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సాగర్‌కు ఇన్‌ఫ్లో 1,71,683 క్యూసెక్కులు కాగా.. అవుట్ ఫ్లో 2,12,753 క్యూసెక్కులుగా ఉన్నది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. సాగర్ ప్రస్తుత నీటిమట్టం 587 అడుగులు. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 305.50 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

# ఎల్లంపల్లి మోటార్లు మేము ఆన్ చేయాలా? మీరు చేస్తారా?: హరీష్ రావు

(మొదటి పేజీ తరువాయి)

కాళేశ్వరం ప్రాజెక్టు పంపులను ఆన్ చేసి రిజర్వాయర్లను నింపాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు మీద కోపంతో రైతులకు అన్యాయం చేయొద్దని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. బురద రాజకీయం చేస్తూ వరదను వృథాగా పోనీయొద్దని, గోదావరి పరివాహకంలో చాలా జలాశయాలు ఖాళీగా ఉన్నాయని, ఎల్లంపల్లి నుంచి వెంటనే రోజుకు రెండు టిఎంసిల నీళ్లు ఎత్తిపోయాలని, ఎల్లంపల్లి ప్రాజెక్టులో ఏడు మోటర్లు ఉంటే రెండు మాత్రమే నడుపుతున్నారని, కాళేశ్వరం కూలిందని దుష్ప్రచారం చేసేందుకు మోటార్లు నడపడంలేదని హరీష్ రావు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోటార్లు ఆన్ చేయకుంటే తాము వెళ్లి ఆన్ చేస్తామని హెచ్చరించారు. దురుద్దేశంతో మేడిగడ్డ పిల్లర్లకు మరమ్మతులు చేయడంలేదని విమర్శించారు.

# ఏడుపాయల ఆలయం జలదిగ్బంధం

(మొదటి పేజీ తరువాయి)

రాజగోపురం వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని దర్శించుకున్నారు. ప్రధాన ఆలయం ముందు ఉధృతంగా ప్రవహిస్తున్న మంజీరా నది దృశ్యాలను భక్తులు చూసి ఆశ్చర్యపోతున్నారు. భద్రత చర్యల్లో బాగంగా ఏడుపాయల పరిసర ప్రాంతాల్లో పోలీసులు బారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నది పరిసరాలకు ప్రజలు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు

# ఢిల్లీలో స్పేస్ హీరో శుభాంశు శుక్లాకు ఘన స్వాగతం



**న్యూఢిల్లీ ఆగస్టు 17:** భారత వ్యోమగామి శుభాంశు శుక్లా స్వదేశానికి చేరుకున్నారు. ఢిల్లీ విమానాశ్రయంలో స్పేస్ హీరో శుభాంశు శుక్లాకు ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్, కేంద్రమంత్రి జితేంద్ర సింగ్, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఘన స్వాగతం పలికారు. ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీతో శుక్లా భేటీ కానున్నారు.యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్ష పరిశోధన కేంద్రం (ఐఎస్ఎస్)కి వెళ్లిన భారత వ్యోవగామి శుభాంశు శుక్లా జులై 15న తిరిగి భూమిపైకి చేరుకున్న విషయం తెలిసిందే. అంతరిక్షంలో ఆయన 18 రోజులు గడిపారు. మానవాళికి ఉపయోగపడే ప్రయోగాలు చేశారు.

# తారక్‌ను బూతులు తిట్టిన ఎమ్మెల్యే.. ఫ్యాన్స్ ఆగ్రహం.. ఆపై క్షమాపణ



**అనంతపురం, ఆగస్టు 17:**అనంతపురం అర్బన్ టిడిపి ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ చిక్కుల్లో పడ్డారు. ప్రముఖ హీరో జూ.ఎన్టిఆర్‌ను ఆయన బూతులు తిడుతున్న ఆడియో ఒకటి సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. జూ.ఎన్టిఆర్ నటించిన వార్-2 సినిమా ప్రదర్శనను ఆపేయాలంటూ సదరు ఆడియోలో ఎమ్మెల్యే వార్నింగ్ ఇచ్చారు. ఈ ఆడియో విన్న జూ.ఎన్టిఆర్ అభిమానులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించారు. పోలీసులు వారిని అదుపు చేశారు.అయితే దీనిపై ఎమ్మెల్యే క్షమాపణ చెప్పారు. ఆ ఆడియో రికార్డు తనది కాదు అని ఆయన అన్నారు. లోకల్ రాజకీయాల్లో భాగంగా తనపై గిట్టని వాళ్లు చేసిన పని ఇది అని పేర్కొన్నారు. తనకు చిన్నప్పటి నుంచి నారా, నందమూరి ఫ్యామిలీలపై చాలా అభిమనం ఉందని తెలిపారు. ఎన్టిఆర్ అభిమానులు బాధపడి ఉంటే క్షమాపణలు అడుగుతున్నాను అని స్పష్టం చేశారు.అయినప్పటికీ ఫ్యాన్స్ ఆందోళన విరమించలేదు. నందమూరి ఫ్యాన్స్ లేనిదే టిడిపి లేదని అన్నారు. ఫ్యాన్స్ కన్నెర్ర చేస్తే టిడిపి ఉండదు అని.. వీళ్లను మేమే ఓట్లేసి గెలిపించామని మండిపడ్డారు.

మల్కాజిగిరి

Volume : 1
Issue No : 75

Monday,august,18,2025

సోమవారం,
ఆగష్టు 18, 2025

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# గంజాయి పట్టివేత: ఉట్కూర్ ఎస్సై రమేష్



**నారాయణపేట జిల్లా / నమస్తే భారత్ :** ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కోరేబాన్ సంజీవ్ s/o లక్ష్మప్ప వయస్సు 23 సం.లు, డెలివరీ బాయ్, కర్ణాటక రాష్ట్రం, గుర్మిట్కల్ కు చెందిన వ్యక్తి పులిమామిడి గ్రామానికి చెందిన చెట్టు కింది అరవింద్ కుమార్ s/o హనుమంతు, వయస్సు 22 సం.లు అనే వ్యక్తికి ఉట్కూరు శివారులోని అయ్యప్ప స్వామి టెంపుల్ వెనక భాగంలోని గల వెంచర్ లో గంజాయి అమ్ముతుండగా పక్క సమాచారంతో ఉట్కూర్ పోలీసులు దాడులు నిర్వహించి ఇద్దరు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 125 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని వారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఉట్కూర్ ఎస్సై రమేష్ తెలిపారు.యువత గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అలాంటి వ్యసనాల బారినపడి జీవితాలు నాశనం చేసుకోవద్దని, గంజాయి డ్రగ్స్ ఎవరైనా అమ్మిన, సేవించిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. యువత చెడు మార్గాల బారిన పడకుండా బాగా చదువుకొని, ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎస్ఐ కోరారు.

# ప్రశాంతంగా ముసిన జల్ది బిందె కార్యక్రమం అధ్యక్షులు రవికుమార్



**నమస్తే భరత్ :** నారాయణపేట జిల్లాఉట్కూరు మండలంలోని పులుమామిడి గ్రామంలోశ్రీ శ్రీ రాములింగేశ్వర స్వామిశ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామిజల్ది బిందె కార్యక్రమంలోపాల్గొన్న,శ్రీ రామలింగేశ్వర స్వామి టెంపుల్ంపుల్ అధ్యక్షులు,రవికుమార్ మాట్లాడుతూ,జల్ది బిందె కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి, భక్తులకు ధన్యవాదాలు అన్నారు,,ఈ కార్యక్రమంలో,టెంపుల్ అధ్యక్షులు రవి కుమార్,మాజీ సర్పంచ్ చిన్న సూర్య గౌడ్, వెంకటేష్ గౌడ్ టీచర్,బంగారి రాములు, గాదం కృష్ణయ్య,కండక్టర్ రాజశేఖర్,మహిళలు పాల్గొన్నారు

# ఏడితేరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పంటలు నీట మునిగాయి





**ఉట్కూర్ మండలం / నమస్తే భారత్:**నారాయణపేట్ జిల్లా ఉట్కూర్ మండల పరిధిల గ్రామాలలో వారం రోజులుగా ఏడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షలకు వాగులు,చెరువులు పొంగి పొర్లుతున్నాయి. ఈ క్రమంలో రైతులు వాలా గోడు వెళబోసుకుంటున్నారు. పంటలు చాలా ఎకరాలు నీటిలో మునిగాయి.పత్తి,వరి,కంది పంటలు చాలా వరకు,నీట మునిగాయి.అని రైతులు ప్రభుత్వనికి, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మమల్ని ఆదుకోవాలి.నష్టపోయినా పంటలకు,నష్టపరిహారం.అందజేయాలని,ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# దిన కర్మకు మొగిలిపెల్లి పద్మ W/o కృష్ణయ్య కుటుంబానికి 25,000రూపాయలు ఆర్థిక సహాయం తాడ్వాయి 1992 SSC బ్యాచ్ క్లాసుమేట్స్






**ములుగు జిల్లా నమస్తే భారత్ తేది, 17/08/2025 ఆదివారం** :కోడిశాల గ్రామం, ఇటీవల మరణించిన మృతిరాలు కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేసిన మొగిలిపెల్లి కృష్ణయ్య గారికి తాడ్వాయి 1992 SSC బ్యాచ్ క్లాసుమేట్స్ తరుపున రూపాయలు 25,000 ఇరవై ఐదు వేల రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయా న్ని అందజేసినారు

# ఘనంగా రామలింగేశ్వర స్వామి జల్ది బిందె




**ఉట్కూర్ మండలం / నమస్తే భారత్:**పులిమామిడి లో వీర శైవ లింగాయత్ ల ఆధ్వర్యంలో శ్రీ రామలింగేశ్వర స్వామి జల్ది బిందె సేవను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామ పురవీధుల గుండ భాజా భజంత్రీలు,బ్యాండ్ మేళాలు, అడుగుల భజన,చెక్కభజనలతో ఊరేగించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివనామస్మరణతో రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని మార్మోగించారు.సోమవారం ఉదయం అగ్నిగుండం, సాయంత్రం రథోత్సవం నిర్వహిస్తున్నట్లు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# విద్యార్థులు మొబైల్ ఫోన్ లను విడిచి ఆటలు మైదానం వైపు రావాలి

## -బావ సార క్షత్రియ రాష్ట్ర అధ్యక్షులు ఉమేష్ కుమార్ జైత్రానే

**నారాయణపేట జిల్లా / నమస్తే భారత్:**పాఠశాల కళాశాలల విద్యార్థిని విద్యార్థులు మొబైల్ ఫోన్ లను విడిచి ఆటల మైదానం వైపు రావాలని భవసార క్షత్రియ రాష్ట్ర అధ్యక్షులు ఉమేష్ కుమార్ జైత్రానే అన్నారు. సరాఫ్ బజార్ వీధిలోని దత్తాత్రేయ మందిరం లో భవసార క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు విద్యా సదస్సుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో చదువుకునే వారు పుస్తకాలను పక్కనపెట్టి మొబైల్ ఫోన్ లకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని దీనిని పక్కనపెట్టి విద్యార్థిని



విద్యార్థులు ఆట పాటలలో సైతం రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. నేటి సమాజంలో చదువుకునే విద్యార్థులతో పోటీపడి చదువుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఆయన సూచించారు. చదువుల తల్లి సరస్వతి దేవిని పూజిస్తే చదువుల తల్లితో పాటు లక్ష్మీదేవి ఆశీర్వాదం ఇస్తుందని అప్పుడే చదువుతోపాటు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని ఆయన విద్యార్థులకు సూచించారు. అంతేకాక ప్రపంచంలోనే హిందూ సంప్రదాయం చాలా గొప్పదని హిందూ సంప్రదాయానికి ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని ఆయన అన్నారు. చదువుతోపాటు నేటి సమాజంలో జరుగుతున్న మంచి చెడు అంశాలపై ఆయన విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు లోకండే శ్రీధర్, కిషోర్ తాండ్లే, వసంత్ కుమార్, బాసూద్కర్, నారాయణపేట బావ సార క్షత్రియ సమాజ్ అధ్యక్షులు తెల్కర్ విజయ్ కుమార్, సెక్రెటరీ రమేష్ నింకార్, శ్రీనివాస్, క్షీరసాగర్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కొడంగల్ తాలూకా ముదిరాజ్ సంఘం నాయకులు

**నమస్తే భారత్ / కొడంగల్ :**హైదరాబాదులోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఆదివారం కొడంగల్ తాలూకా ముదిరాజ్ సంఘం నాయకులు కలిశారు. ఈ సందర్భంగా వారు ముదిరాజ్ కులాన్ని బిసి డి గ్రూప్ నుండి బీసీ ఏ గ్రూపు లోకి మార్చాలని కోరడంతో పాటు కోస్గి, కొడంగల్ పట్టణ కేంద్రాల్లో ముదిరాజ్ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. గ్రూప్ మార్పిడి విషయంపై బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ని వెంటనే ఆదేశించినట్టు తెలిపారు. అక్కడే ఉన్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు సూచన చేస్తూ గ్రూప్ మార్పిడి విషయంపై పర్యవేక్షణ చేసి అవసరమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారని అన్నారు.సీఎంను కలిసిన వారిలో నారాయణపేట జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎస్ వేణుగోపాల్ ముదిరాజ్, కోస్గి మండల అధ్యక్షులు తుడుం శ్రీనివాస్ ముదిరాజ్. ముదిరాజ్ నాయకులు పి. శ్రీకాంత్ ముదిరాజ్,చిన్నికృష్ణసత్యపాల్ ,నరసప్ప ,బాలయ్య,వెంకటయ్య, పకీరప్ప, నారాయణ,మాజీ ఎంపీపీ వెంకటయ్య,మాజీ ఎంపీటీసీ నర్సింలు నాయుడు, జయరాములు తదితరులు ఉన్నారు.



# అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్,జిల్లాలో విస్తృతంగా పర్యటించారు

## బయ్యారం,గార్ల,డోర్నకల్, మరిపెడ మండలాలు మహబూబాబాద్ జిల్లా, జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ)

**నమస్తే భారత్ :-మరిపెడ** :రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యం జిల్లాలో వరదల వలన సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ స్థాయి నుండి ప్రత్యేక అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది వరకు క్షేత్రస్థాయిలోనే ఉంటూ స్థానిక పరిస్థితులను గమనిస్తూ ముందస్తు చర్యలు తీసుకొని సిద్ధంగా ఉండాలని ప్రభుత్వం, మంత్రి ఆదేశించినందున ఆదివారం అందరూ వారికి కేటాయించిన ప్రదేశాలలో విధులలో ఉన్నారు,కలెక్టర్ గార్ల మండలం రామాపురం లో లెవెల్ వంతెన, సీతంపేట పెద్ద చెరువు, లను సందర్శించి వరద పరిస్థితిని సమీక్షించారు, ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రత్యేక అధికారి హరి ప్రసాద్, తహసిల్దార్,



ఎంపీడీవోలకు సూచించారు,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్,బయ్యారం మండలం, పెద్ద చెరువు, నామాలపాడు (లో లెవెల్ వంతెన) గార్ల, డోర్నకల్ మండలం ములకలపల్లి వంతెన, మరిపేడ పురుషోత్తమాయగూడెం బ్రిడ్జి, ఎడ్జెర్ల, పెద్ద చెరువు, లను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు, అలాగే (18) మండలాల ప్రత్యేక అధికారులు మండల స్థాయి బృందం తో కలిసి చెరువులు, కుంటలు ,వాగులు, వంతెనలు, బ్రిడ్జిలు తదితర అన్ని సమస్య ఆత్మక ప్రాంతాలు తనిఖీ చేస్తూ ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించడం జరుగుతుందని, సామాన్య ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.జిల్లాలో రేపటి వరకు రెడ్ అలర్ట్ ఉన్నందులో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించినందున, అందరూ అప్రమత్తంగా ఉంటూ తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందా అన్నారు, ఇప్పటికే జిల్లాలో విపత్తుల నివారణ సిబ్బంది, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్, బృందాలు సిద్ధంగా ఉన్నాయని, అధికారులు హెడ్ క్వార్టర్ మైంటైన్ చేస్తూ ఉన్నారని పూర్తిస్థాయిలో ప్రస్తుతానికి జిల్లా లో ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని కలెక్టర్ అన్నారు, ఈ పర్యటనలో ప్రత్యేక అధికారులు శ్రీనివాసరావు, హరిప్రసాద్, డాక్టర్ కిరణ్ కుమార్, స్థానిక తహసీల్దారులు నాగరాజు, కృష్ణవేణి, శారద, ఎంపీడీవోలు, సంబంధిత ఇరిగేషన్ ఆర్ అండ్ బి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దశ దిన కర్మకు హాజరై వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజ సూర్య గారు

## అంగన్వాడీ టీచర్ కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది

తేదీ: 17.08.2025 ఆదివారం అనగా ఈరోజున తాడ్వాయి మండలం , కొడిశాల గ్రామానికి చెందిన మొగిలిపల్లి పద్మ (అంగన్వాడీ టీచర్) కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి దశ దిన కర్మకు హాజరై వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించి , వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజ సూర్య గారుఈ కార్యక్రమంలో




ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి , తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు , మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్ , తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర , ములుగు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి , గోవిందరావు పేట యూత్ అధ్యక్షులు చింత క్రాంతి , వర్కింగ్ ప్రెసిడెంట్ నేపాల్ రావు , గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్ , మండల నాయకులు మధ్రి నరేష్ , గంట సాయి రెడ్డి , తదితర నాయకులు పాల్గొన్నారు.

# వర్షం పడింది అంటే చాలు వణుకు పుడుతుంది

## గ్రామస్తులతో కలిసి ధర్నా

**నమస్తే భారత్, రాజేంద్రనగర్, ఆగస్ట్ 17.** మొయినాబాద్ మండలాలను కలిపే రోడ్ పూర్తిగా కరాబ్ ఐన విషయం అందరికి తెలిసిందే ఈ వర్షాల కారణంగా మరింత అధ్వణంగా మారిపోయిందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వాహన దారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు వాహనాలు ఈ రోడ్ లో పోవడం వల్ల పూర్తిగా పాడైపోతున్నాయని. రోజు కు ఈ రోడ్డు పైన దాదాపు ఐదు వేల వాహనాలు రాకపోకలు సాగిస్తా యని .. రైతులు కూరగాయలు తీసుకొని శంషాబాద్ మార్కెట్ కీ వెళ్లే ప్రాంతం ఈ రోడ్డు విషయం లో రైతులు బాగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు..ముఖ్యం గా కే. బి దొడ్డి గ్రామస్తులు ఇదివరకు సుల్తాన్ పల్లి రోడ్డు మార్గాన గ్రామానికి వచ్చేవారు ఈ వర్షాల కారణంగా ఏంటేరు వాగు వచ్చి అక్కడి నుండి రాకపోక



లకు అంతరాయం ఏర్పడిందని .ఈ రోడ్ ద్వారా నె బి దొడ్డి గ్రామానికి రావాలి. చాలా ఇబ్బందులు పడుకుంటు గ్రామానికి వస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభు త్వం పట్టించుకోని రోడ్డు వేహించాలని ఈరోజు రోడ్డు పైన వాహనాలను నిలిపివేసి ధర్నా చేయ డం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే దృష్టికి ఈ సమ స్యను తీసుకెళ్లి రోడ్డు వేహించాలని నాయకులను అధికారులకు కోరడం జరిగింది.ఈ కార్య క్రమంలో కచారం మాజీ సర్పంచ్ మైలారం బిక్షపతి, కే. బి దొడ్డి జి. మల్లికార్జున్, యాదయ్య, శ్రీకాంత్, నరేష్, కుమార్, శంకర్, అభి, అమ్డాపూర్ గ్రామానికి చెందిన నారంరెడ్డి, సిద్దు,అమ్డాపూర్ గ్రామస్తులు పెద్దసంఖ్య పాల్గొన్నారు.

# రేపు శంషాబాద్ కు మందకృష్ణ మాదిగ రాక







**నమస్తే భారత్, రాజేంద్రనగర్,:**నేడుబేగం ఫంక్షన్ హాల్ నందు పెన్షన్ పెంచాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించాలని డిమాండ్ చేస్తూ జరగబోతున్న రాజేంద్రనగర్ నియోజకవర్గ పెన్షన్ దారుల మహాసభ.ప్రతి గ్రామం నుంచి పెన్షన్ దారులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.రంగారెడ్డి జిల్లా ఇంచార్జులు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, MSF రాష్ట్ర సీనియర్ నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ, శంషాబాద్ ఇంచార్జి కొత్తూరు రమేష్ మాదిగ, అధ్యక్షులు చిన్నగండు భాస్కర్ మాదిగ, MSF జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ మాదిగ, MSF శంషాబాద్ నాయకులు పాల మహేష్ మాదిగ తదితరులు గ్రామాల్లో పెన్షన్ దారులు నేకం చేసి సభలు నిర్వహించి 18 శంషాబాద్ సభను విజయవంతం చేయాలని చైతన్యం చేయడం జరిగింది.వికలాంగుల పెన్షన్లు రూ.6000కు పెంచాలని మరియు మొత్తం చేయూత పెన్షన్ దారుల పెన్షన్లు రూ 4000 పెంచాలని డిమాండ్ చేస్తూ శ్రీ మంద కృష్ణ మాదిగ గారు నడుపుతున్న మానవీయ ఉద్యమంలో స్వచ్ఛందంగా పాల్గొని ప్రభుత్వం పై ఒత్తిడి పెంచాలని కోరారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు గ్రామాల్లో ఫీవర్ సర్వే : వైద్యాధికారి



**నార్నూర్ :** సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు సామాజిక ఆరోగ్య ఆసుపత్రి వైద్య అధికారి జితేందర్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలోని నాగల్ కొండ, ముస్లిం వాడ, మల్కు గూడా, తాడిహత్నూర్, బీసీ వాడ, గుంజాల తో పాటు పలు గ్రామాల్లో ఆదివారం రాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించారు.స్థానికులకు వైద్య పరీక్షలు చేస్తూ అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. గ్రామాల్లో అపరిశుభ్రత లోపించకుండా చూడాలని స్థానికులకు సూచించారు.చిన్నపాటి జ్వరం దగ్గు జలుబు ఉన్న ఆసుపత్రికి వచ్చి వైద్య చికిత్సలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి తులసీదాస్, ఆరోగ్య పర్యవేక్షకులు చౌహాన్ చరణ్ దాస్, సత్యావ్వ, వైద్య సిబ్బంది ప్రియాంక, సింధు, విమల, మానుకు బాయ్, ఈశ్వర్, జవహర్ లాల్, ఆడే దినేష్, గోకుల్, ఆశా కార్యకర్తలు సరిత, బజ్జు బాయి, రుక్మాబాయి, సుగుణ, లక్ష్మి, శ్రీలత ఉన్నారు.

# ఊట్కూర్‌లో గంజాయి స్వాధీనం. ఇద్దరు యువకుల అరెస్టు



**ఊట్కూర్ :** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలో గంజాయి విక్రయాలు చాప కింద నీరుల కొనసాగుతున్నాయి. ఈ నెల 15న ఊట్కూర్‌మండల కేంద్రంలోని మక్తల్ ప్రధాన రహదారి అయ్యప్ప స్వామి టెంపుల్ సమీపంలో అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు యువకులను టాస్క్ ఫోర్స్ పోలీసులుఅదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. యువకుల వద్ద నుంచి 125 గ్రాముల గంజాయిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకుని ఊట్కూర్ ఎస్సై రమేష్ కు సమాచారం అందించారు.నిందితులలో ఒకరు ఊట్కూర్ మండలం చెట్టు కింది అరవింద్ ( 22 ) , కర్ణాటక రాష్ట్రం గుర్మిట్కల్ తాలూకా కేంద్రానికి చెందిన కోరేబాన్ సంజీవ్ ( 23) గుర్తించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు జిల్లా జైలుకు తరలించారు. నిషేధిత గంజాయి విక్రయాలు చేపడితే చట్టపరమైన శిక్షలు తప్పవని ఎస్సై రమేష్ హెచ్చరించారు. గ్రామాల్లో గంజాయి విక్రయాలు చేపడితే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు.సరిహద్దు శివారులో..తెలంగాణ సరిహద్దు శివారులోని గుడిమిట్కల్, యాద్గీర్ పట్టణాల నుంచి శివారు గ్రామాల మీదుగా ఊట్కూర్ మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాలైన పులిమామిడి, చిన్నపొర్ల, పెద్దపొర్ల, మల్లేపల్లి, ఎడవెల్లి, నిడుగుర్తి, పెద్ద జట్రం తదితర గ్రామాలకు గంజాయి సరఫరా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు పట్టణాలకు మాత్రమే పరిమితమైన గంజాయి విక్రయాలు గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరించడంతో గంజాయి మత్తులో యువత తూలుతున్నారు దినసరి కూలీలు, కళాశాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని గుట్టు చప్పుడు కాకుండా గంజాయి అమ్మకాలను చేపడుతున్నారు. విద్యార్థులు, యువత గంజాయి మత్తుకు బానిస అవుతుండడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గంజాయి సరఫరాను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# హరీశ్ రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారు : ఆది శ్రీనివాస్

**హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టుపైన మాజీ మంత్రి హరీశ్ రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. కాళేశ్వరాన్ని కూలేశ్వరం చేసింది మీరు కాదా..? అని ఆయన ప్రశ్నించారు. ఆనాడే తమ్మిడిహట్టి దగ్గర బ్యారేజ్ కట్టి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు కదా.. అని నిలదీశారు. ఆయన (ఆదివారం) మీడియాతో మాట్లాడారు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే మేడిగడ్డ కూలిందని హరీష్ రావుకు గుర్తు లేదా అని ప్రశ్నించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మేడిగడ్డలో నీళ్లు నిల్వ చేయవద్దని చెప్పిందని పేర్కొన్నారు.కాళేశ్వరం కట్టింది మీ హయాంలోనే.. కూలింది కూడా మీ హయాంలోనే అని ఆది శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు బాంబులు పెట్టారని, కుట్ర చేశారని హరీష్ రావు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. ముందు మీరు మీ పార్టీని చక్కదిద్దుకోవాలని సూచించారు. ఎప్పుడు నీళ్లు నింపాలో, ఎప్పుడు వదలాలో సీఎం రేవంత్ రెడ్డికి తెలుసని చెప్పుకొచ్చారు. మీ అవినీతి అక్రమాల వల్లనే కాళేశ్వరం కూలిందని ఆరోపించారు. కాళేశ్వరం తెలంగాణకు గుది బండలా మారిందన్నారు. మేడిగడ్డలో నీళ్లు నిల్వచేసి ఆ బ్యారేజ్ కొట్టుకుపోయి తమ ప్రభుత్వానికి చెడ్డ పేరు రావాలని హరీష్ రావు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. తాము అన్ని ప్రాజెక్టులు నింపుతాం.. రైతులకు నీళ్లు ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. హరీష్ రావు బురద రాజకీయాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు.

# అనారోగ్యంతో పోలీసు జాగిలం మరణం. అధికారిక లాంఛనాలతో అంతిమ వీడ్కోలు



**నల్లగొండ :** అనారోగ్యంతో మరణించిన పోలీసు జాగిలానికి అధికారిక లాంఛనాలతో పోలీసులు అంతిమ వీడ్కోలు పలికారు. నల్లగొండ జిల్లా పోలీసు శాఖకు జాగిలం పింకి అందించిన సేవలు మరువలేనివి అని పోలీసు ఉన్నతాధికారులు కొనియాడారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. నేర పరిశోధనలో సాటి లేని జాగిలం, వాసన పసిగట్టిందంటే వదిలి పెట్టని నైజం అనేక కీలక కేసులలో నేరస్థులను డిటెక్ట్ చేసి పోలీస్ శాఖకు వెన్నుదన్నుగా నిలిచి దాదాపు 12 సంవత్సరాల కాలం పాటు విధి నిర్వహణలో విశేష సేవలు అందించి అనారోగ్య కారణంగా ఈ రోజు మరణించడం చాలా బాధాకరమని ఆయన పేర్కొన్నారు. 2014 సంవత్సరంలో ఐఐటీ మొయినాబాద్‌లో 9 నెలల పాటు డాగ్ హ్యాండ్లర్ నాగరాజుతో పాటు శిక్షణ పొంది శిక్షణా కాలంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించింది.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విధినిర్వహణలో భాగంగా నల్లగొండ 1 టౌన్ పరిధిలో బొట్టుగూడలో ఒక వ్యక్తిని ముక్కలు ముక్కలుగా చేసి పలు చౌరస్తాలలో తల మొండెం వేరు చేసిన సంచలన హత్య కేసులో కీలక పాత్ర పోషించింది. నల్లగొండ జిల్లా కేంద్రంలో జూలకంటి ఇంద్రా రెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద జరిగిన రూ. ఒక కోటి 40 లక్షల చోరీ కేసులో గంటల వ్యవధిలో నిందితుల జాడలను కనిపెట్టింది. గుండాల మండలంలోని వంగాల గ్రామంలో ఒక వ్యక్తిని చంపి బావిలో పడవేసిన వారం రోజుల తరువాత విషయం తెలుసుకున్న తరువాత ఈ డాగ్‌తో అన్వేషణ చేస్తే నిందితుల ఇండ్లలోకి వెళ్లి పసిగట్టింది. ఇలా పింకీ విధినిర్వహణలో చేసిన సేవలు మరువలేనివి.విధి నిర్వహణలో అనేక సేవలు అందించిన పింకీ జాగిలం పార్థివదేహానికి జిల్లా ఎస్పీ సూచనల మేరకు అడిషనల్ ఎస్పీ రమేష్ పూలమాల వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది.

# “42% రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రామించేది లేదు”

## తెలంగాణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు



**హైదరాబాద్ :**కూకట్‌పల్లి, యెల్లమ్మ బండ, గోదా కృష్ణ కళ్యాణ మండపం నిండా బీసీ యువతతో మార్మోగింది. ‘బీసీ యువ గర్జన’ పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమం జాతీయ బీసీ యువసేన అధ్యక్షుడు పెచ్చేటి మురళి రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. సమన్వయకర్తగా గాజుల రామారాం కార్పొరేటర్ రవుల శేషగిరిరావు వ్యవహరించారు.రాష్ట్ర వ్యాప్తంగా వందలాది బీసీ యువత తరలి వచ్చి, తమ హక్కుల కోసం గళమెత్తారు. సభలో బీసీ కుల వృత్తులను ప్రతిబింబించే పాటలు, బీసీ హక్కుల సాధన కోసం ప్రత్యేకంగా రచించిన గీతాలు ప్రజలను కట్టిపడేశాయి. బీసీ గాయకుల ప్రదర్శనలు సభలో ఉత్సాహం నింపాయి.

**“ధర్నాలతో కాదు, చట్టబద్ధమైన ప్రక్రియలతోనే రిజర్వేషన్లు సాధ్యం”**

సభకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు మాట్లాడుతూ %– “గత 19 నెలలుగా బీసీ రిజర్వేషన్ల పేరుతో ప్రభుత్వం తప్పుడు విధానాలను అవలంబిస్తూ మోసం చేస్తోంది. జనతర్ మంతర్ వద్ద ధర్నాలతో ప్రయోజనం లేదు. రాజ్యాంగబద్ధమైన, చట్టబద్ధమైన మార్గాల ద్వారానే రిజర్వేషన్లు సాధ్యమవుతాయి.”






అని స్పష్టం చేశారు.ప్రభుత్వం జారీ చేసిన జి.ఓల ఆధారంగా ఏర్పడిన కమిషన్‌లు న్యాయస్థానాల్లో నిలబడవని ఆయన పేర్కొన్నారు. “చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన కమిషన్‌లు కాకుండా తాత్కాలికంగా నియమించిన కమిషన్‌ల సిఫారసులు చెల్లవు. న్యూఢిల్లీ లో ధర్నాలు పెట్టడం, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లు ఇవ్వడం కాలయాపన తప్ప అసలు పరిష్కారం కాదు” అని డా. వకుళాభరణం విమర్శించారు.

**“యువతే మార్పుకు బాట”:**“బీసీ యువత ఉద్యమిస్తే సాధించలేనిది ఏమీలేదు. హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకు రావాలి. సమాజంలోని వెనుకబడిన వర్గాల సాధికారతకు యువతే మార్గదర్శి” అని డా. వకుళాభరణం పిలుపునిచ్చారు.

**రాష్ట్ర వ్యాప్త ఉద్యమాల హెచ్చరిక :** “బీసీ యువ గర్జనలు ఇక్కడితో ముగియవు. రాష్ట్రమంతటా ప్రతి జిల్లాలో భారీ ఉద్యమాలను చేపడతాం. 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రామించేది లేదు” అని ఆయన గర్జించారు.

**ఏకతాటిపైకి వచ్చిన బీసీ సమాజం**

ఈ సభలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. వందలాది బీసీ యువత ఏకస్వరంతో నినాదాలు చేస్తూ సభ ప్రాంగణాన్ని మార్మోగించారు. “మా హక్కులు – మా రిజర్వేషన్లు”, “42% సాధించాలి – వెంటనే అమలు చేయాలి” వంటి నినాదాలు ప్రత్యేక ఉత్సాహాన్ని తెచ్చాయి.

బీసీల హక్కుల సాధన కోసం నిర్వహించిన ఈ ‘బీసీ యువ గర్జన’ కేవలం ఒక సభగాక, భవిష్యత్తులో పెద్ద ఉద్యమాలకు నాంది పలికే చరిత్రాత్మక వేదికగా నిలిచింది.

# ఆమెకు అండగా నిలబడం అన్నగా నా బాధ్యత ఎమోషనల్ అయిన కేటీఆర్



**గంభీరావుపేట :** బతికున్నంత కాలం బీఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడిన ఓ ఇంటి ఆడబిడ్డ పెండ్లికి పార్టీ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన ధ్యానబోయిన నర్సింహులు, ఆయన కుమారుడు నరేశ్ ఇద్దరూ బీఆర్ఎస్ పార్టీ కోసం అంకితభావంతో పనిచేశారు. కానీ ఇద్దరూ కొన్నేండ్ల వ్యవధిలోనే అకాల మరణం చెందారు. ఇప్పుడు ఆ కుటుంబానికి ఆధారంగా ఉన్న ఒకే ఒక ఆడబిడ్డ పెళ్లి జరుగుతుందని ఆహ్వానం అందడంతో ఆయన వేడుకకు హాజరై ఆశీస్సులు అందించారు. ఈ మధుర క్షణాన్ని ట్విట్టర్ (ఎక్స్) ద్వారా పంచుకున్న కేటీఆర్.. ‘ఈ రోజు ఒక ప్రత్యేకమైన ఆహ్వానం అందింది నాకు ఇదొక ప్రత్యేకమైన అనుభూతి’ అని తెలిపారు.‘ ప్రతి అమ్మాయి తన వివాహానికి నాన్న ఆశీర్వాదం, అన్నయ్య అండ కావాలని కోరుకుంటుంది. కానీ నా చెల్లి తన నాన్న, అన్నయ్యను కోల్పోయిన తర్వాత ఆ లోటును తీర్చమని నన్ను పిలిచింది. ఆమె ఆహ్వానం నాకు కేవలం ఆహ్వానం కాదు అది నా మీద ఉంచిన నమ్మకం, ఒక అన్నయ్యపై ఉంచిన ఆశ.’ అని కేటీఆర్ తెలిపారు. ఆ ఆడబిడ్డ ఆహ్వానం నా మనసును కదిలించింది. ఆమె కోరికను గౌరవించడం నా బాధ్యతగా, కర్తవ్యంగా భావించానని పేర్కొన్నారు.” నికార్సయిన తెలంగాణ బిడ్డలే బీఆర్ఎస్ బలం, బలగం. గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన ధ్యానబోయిన నర్సింలు జీవితకాలం బీఆర్ఎస్ పార్టీ అభ్యున్నతి కోసం కృషిచేశారు. కరోనా విపత్తు సమయంలో వారు మరణించారు. ఆ తర్వాత ఆ ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న వారి కుమారుడు ధ్యానబోయిన నరేష్ రోడ్డు ప్రమాదంలో మరణించారు. తాను చనిపోయిన తన అవయవాలు జీవన్ దాన్ కు దానం చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ” అని కేటీఆర్ తెలిపారు. చెల్లెలు నవిత ఆనందంలో భాగస్వామి కావడం, ఆమెకు అండగా నిలవడం అన్నగా, ఆత్మీయుడిగా నా బాధ్యత అని భావించానని తెలిపారు. ప్రజలతో ఉన్న అనుబంధం రాజకీయాలకు మించినది. మనందరికీ ఒకటే కుటుంబం అని ఇలాంటి సందర్భాలు నాకు ఎప్పుడూ గుర్తు చేస్తూనే ఉంటాయని చెప్పారు. చెల్లెలు నవిత–సంజయ్ దంపతుల కొత్త జీవిత ప్రయా ణం సంతోషం, ప్రేమ, ఆశీర్వాదాలతో నిండిపోవాలని హృద యపూర్వకంగా కోరుకుంటున్నానని తెలిపారు. వారికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

# బీసీలకు అవకాశాలు ఇచ్చేందుకు ఏ పార్టీ సిద్ధంగా లేదు: తీన్మార్ మల్లన్న



**నిజామాబాద్, ఆగస్ట్ 17:** బీసీలకు రాజకీయ అవకాశాలు ఇవ్వడానికి ఏ పార్టీ సిద్ధంగా లేదని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్‌లోని 8 స్థానాల్లో బీసీ అభ్యర్థులను బరిలో దింపుతామని ఆయన ప్రకటించారు. ఆదివారం నిజామాబాద్‌లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నుంచి నిజామాబాద్ ఎంపీగా గెలుపొందిన కల్వకుంట్ల కవిత.. ఈ జిల్లాకు ఏం చేసిందని ప్రశ్నించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 25 లక్షల మంది బీసీ జనాభా ఉంటే.. వారిలో ఒక్క బీసీ వర్గానికి చెందిన వారు లేరని గుర్తు చేశారు. అయితే కామారెడ్డి నియోజక వర్గ ఎమ్మెల్యేగా ఉన్న ఏకైక బీసీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అని.. ఆ ఒక్క బీసీ సీటును సైతం వెలమ దొర కేసీఆర్ లాక్కున్నారని మండిపడ్డారు.ఉమ్మడి నిజామాబాద్‌లో ఏ రాజకీయ పార్టీ కూడా బీసీలకు అవకాశం ఇవ్వ లేదన్నారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఓడినా, గెలిచినా ఏడు సార్లు ఆయనకు అవకాశం ఇచ్చిందన్నారు. అయినా అక్కడ ఓసీ జనాభా ఎంత అంటూ ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. బీసీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను ప్రతి ఎన్నికల్లో అసెంబ్లీ స్థానం మారుస్తూ ఆయనకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర కుల గణనలో ఓసీ జనాభా 15 శాతం అని తేలిందని.. సీఎం రేవంత్ రెడ్డి ఆ 15 శాతం తీసుకొని పక్కకు జరుగు అంటూ తీన్మార్ మల్లన్న వ్యంగ్యంగా అన్నారు.తమకు 42 శాతం కాదు 60 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కేబినెట్‌లో బీసీలకు 9 మంత్రి స్థానాలు కేటాయించాలని రేవంత్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. రాష్ట్రంలో బీసీ చర్చ జరుగుతోందన్నారు. జయశంకర్ కన్న కలలు.. బీసీల తెలంగాణ కోసం బీసీ జేఏసీ యుద్ధం చేస్తుందని తెలిపారు. బీసీ 42 శాతం రిజర్వేషన్ల విషయంలో తప్పించుకునే ప్రయత్నాన్ని చేస్తున్నాయంటూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నిప్పులు చెరిగారు. నిజామాబాద్ జిల్లా అగ్రవర్ణల నుంచి విముక్తి కోసం బీసీ జేఏసీ ఉద్యమిస్తుందంటూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు.

# రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబిత ధ్వజం



**హైదరాబాద్ :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజల సొమ్ముతో బీహార్‌లో కోట్ల రూపాయలతో కాంగ్రెస్ ప్రకటనలు ఇస్తుంది. తెలంగాణ రైతులకు, ప్రజలకు, ఉద్యోగులకు, విద్యార్థులకు సంక్షేమ పథకాలు అందించేందుకు మాతరం డబ్బులు లేవు. కానీ వేరే రాష్టాల్లో కోట్ల రూపాయలతో ప్రకటనలకు సర్కార్ సొమ్ము ఖర్చు చేస్తున్నారని సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు.నాడు పాఠశాలలు మొదలైన నాడే పాఠ్యపుస్తకాలు ఇచ్చిన ఘనత నాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ది. గత కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన ఫార్మాసిటీ ప్రాజెక్టును రద్దు చేశారని మండిపడ్డారు. దాని స్థానంలో అవాస్తవ ప్రాజెక్ట్ అయిన ఫ్యూచర్ సిటీని ప్రవేశపెట్టారని ఆయన ధ్వజమెత్తారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం, ఒక నిర్దిష్ట ప్రజా ప్రయోజనం కోసం సేకరించిన భూమిని ఇతరుల ప్రయోజనం కోసం రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు మళ్లించడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెస్ పాలనలో పాఠశాలలు పాఠ్యపుస్తకాల జాడలేదన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పైసలు లేవు. కేజీబీవీలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలకు నిధులు లేవు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీసం ఎక్స్–రే మిషిన్లు రిపేర్ చేయించడానికి డబ్బులు లేవు. ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడానికి రూపాయలు లేవు. రాష్ట్రంలోని పత్రికలకు, జర్నలిస్టుల సంక్షేమానికి నిధులు లేవు. కానీ కాంగ్రెస్ పార్టీకి అనుకూ లంగా కోట్ల రూపాయల తెలంగాణ ప్రజల సొమ్మును బీహార్ ఎన్నికల ప్రకటనల కోసం రేవంత్ సర్కార్ ఖర్చు చేస్తుందని ఎమ్మెల్యే సబిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆ ఆడియో కాల్స్ బోగస్, జూ.ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆందోళనపై టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం, ఆగస్టు 17 :** జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల ఆందోళనపై టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పందించారు. 'ఆ ఆడియో కాల్స్ నావి కాదు.. అంతా బోగస్' అని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వివరణ ఇచ్చారు. 'నేను తొలి నుంచి నందమూరి కుటుంబానికి అభిమానిని. జూ. ఎన్టీఆర్ అభిమానులకు క్షమాపణలు చెబుతున్నా. నా ప్రమేయం లేకున్నా నాపేరు ప్రస్తావించారు.. కాబట్టి క్షమాపణలు. ఆడియో కాల్స్‌పై ఎస్పీకి ఫిర్యాదు చేశా.' అని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ వివాదానికి సంబంధించి తన వివరణను ఆయన వీడియో రూపంలో తన ఎక్స్ హ్యాండిల్ ద్వారా విడుదల చేశారు. ఇలా ఉండగా, ఈ ఉదయం అనంతపురం అర్బన్ టీడీపీ ఎంఎల్ఏ దగ్గుపాటి ప్రసాద్ కార్యాలయాన్ని జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ముట్టడించారు. అర్బన్ టీడీపీ కార్యాలయం ముందు బైఠాయించిన జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్.. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నగరంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న ఆఫీస్ వద్దకు వచ్చిన అభిమానులు.. దగ్గుపాటి బయటకు వచ్చి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జూనియర్ ఎన్టీఆర్‌ని దూషిస్తూ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.. జూనియర్ ఎన్టీఆర్ అభిమానితో మాట్లాడిన ఆడియో కాల్ రికార్డ్ గురించి వారు ప్రశ్నించారు. పరిస్థితి చేజారుతుండటంతో అభిమానులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దగ్గుపాటి లేరని కార్యాలయ సిబ్బంది సమాధానం ఇవ్వడంతో ఆఫీస్ ముందు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు బైఠాయించారు.'తన కట్టె కాలే వరకు టీడీపీతోనే ఉంటానని ఎన్టీఆర్ గతంలోనే చెప్పారు. టీడీపీకి ఎప్పుడు అవసరం వచ్చినా పని చేస్తానన్నారు. కానీ ఎమ్మెల్యే దగ్గుపాటి ఎందుకు అలా దూషించారో చెప్పాలి. మేము కూడా ఓట్లు వేసి ఉంటేనే మీరు ఎమ్మెల్యేవి అయ్యావ్. నాలుగు గోడల మధ్య కాదు.. ఎన్టీఆర్ అభిమానుల ముందుకొచ్చి క్షమాపణ చెప్పాలి' అంటూ జూనియర్ ఫ్యాన్స్ డిమాండ్ చేశారు. దీనిపైనే ఇప్పుడు ఎమ్మెల్యే ప్రత్యేక వీడియో రిలీజ్ చేసి వివరణ ఇచ్చారు. ఇదిలాఉంటే, ఎన్టీఆర్ ఫ్యాన్స్ రూపంలో కొంతమంది విచ్ఛిన్నకారులు, గిట్టనివాళ్లు ఆందోళనలోకి చొరబడి మరింత రెచ్చగొట్టే ప్రయత్నాలు కూడా చేస్తున్నారని స్థానికులు చెబుతున్నట్లు సమాచార

# జూనియర్ ఎన్టీఆర్‌కు సపోర్ట్‌గా నిలిచిన ఆర్కే రోజా.



**అమరావతి:** జూనియర్ ఎన్టీఆర్‌పై అనంతపురం అర్బన్ టీడీపీ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, వైసీపీ నేత ఆర్కే రోజా స్పందించారు. అరచేతితో సూర్యుడిని ఆపలేరని.. అలాగే ఎన్టీఆర్ సినిమాలను కూడా ఆపలేరని ఆమె స్పష్టం చేశారు. జూనియర్ ఎన్టీఆర్ సినిమాలను ప్రతి ఒక్కరూ ఇష్టపడతారని, ప్రజల్లో మాస్ ఇమేజ్ ఉన్న హీరో సినిమాను అడ్డుకోవాలని అనుకోవడం హాస్యాస్పదమని చెప్పారు. ఈవీఎంలను మార్చి, కోట్లాది మంది ప్రజలను మోసం చేసినంత సులువుగా సినిమా ప్రదర్శనలను అడ్డుకోలేరని ఆర్కే రోజా తెలిపారు. సినిమా బాగుంటే హిట్ అవ్వకుండా ఎవరూ అడ్డుకోలేరని.. అదే సినిమా బాగోలేకపోతే ఎవరూ దాన్ని ఆడించలేరని పేర్కొన్నారు. ఈ విషయం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమాతో నిరూపితమైందని తెలిపారు. టీడీపీ, జనసేన ఎమ్మెల్యేలు తలకిందులుగా తపస్సు చేసినా.. ఫ్రీగా టికెట్లు పంచినా కూడా హరిహర వీరమల్లు సినిమాను జనాలు చూడలేదు కదా అని సెటైర్ వేశారు. స్వయానా పవన్ కల్యాణ్ అభిమానులే ఆ సినిమా చూసేందుకు థియేటర్‌కు వెళ్లలేదని సెటైర్లు వేశారు. రాజకీయాలను రాజకీయంగానే చూడాలని, సినిమాలను సినిమా లుగానే చూడాలని ఆర్కే రోజా సూచించారు. సినిమా ఫంక్షన్లలో వైఎస్ జగన్‌ను తిట్టి, సవాళ్లు చేస్తే గేమ్ చేంజర్, హరిహర వీరమల్లు సినిమాలు ఎలా ఫ్లాప్ అయ్యాయో చూశామని తెలి పారు. కాబట్టి సినిమాలను రాజకీయాలను మిక్స్ చేయకండని సూచించారు. జూనియర్ ఎన్టీఆర్ ఇప్పుడు రాజకీయాల్లో లేరని.. ఆయన సినిమాలు చేసుకుంటున్నాడని చెప్పుకొచ్చారు. ఆయన సినిమాలు ఎంత హిట్ అవుతున్నాయో.. అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు అందుకుంటున్నాయో మనం చూస్తూనే ఉన్నామని అన్నారు. ఎన్టీఆర్ సినిమాలను అపాలని టీడీపీ నేతలు మాట్లా దుకోవడం విని జనాలు నవ్వుకుంటున్నారని విమర్శించారు.

# జగన్ భార్య వైఎస్ భారతి కూడా బస్సులో ఫ్రీగా వెళ్లొచ్చు



**అమరావతి:** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంపై వైసీపీ నాయ కులు చేస్తున్న విమర్శలను మహిళా సహకార ఆర్థిక సంస్థ చైర్‌ప ర్సన్ పీతల సుజాత తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు మహిళలకు ఇచ్చిన కానుక స్త్రీ శక్తి పథకమని తెలిపారు. రాఖీ పండుగలా ఈ స్త్రీ శక్తి పథకాన్ని కూడా మహి ళలంతా చిరస్థాయిగా గుర్తుపెట్టుకుంటారని పేర్కొన్నారు. మహి ళల కోసం ఇలాంటి మంచి పథకాన్ని ప్రవేశపెడితే వైసీపీ పేటీ ఎం బ్యాచ్ వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్త్రీ శక్తి పథకంపై విమర్శలు చేయడం వైసీపీ నాయకుల దిగజారుడుతనానికి నిదర్శనమని పీతల సుజాత విమర్శించారు. వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతి కూడా జీరో చార్జీతో పులివెందుల నుంచి అమరావతికి రావచ్చని తెలిపారు. కానీ ఆమెకు రాష్ట్రంలోని చిరునామాతో ఉన్న ఆధార్ కార్డు లేదా గుర్తింపు కార్డు ఉంచాలని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే చంద్రబాబు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే చంద్రబాబు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఇంట్లో పేర్కొన్నారు. ఆడబిడ్డలను వృద్ధిలోకి తీసుకురావాలన్న సిద్ధాంతమే టీడీపీ విధానమని తెలిపారు. ఆనాడు ఎన్టీఆర్ మహిళల హక్కుల కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు డ్వాక్రా అనే విత్తనం వేసి, నేడు కోటిమంది మహిళలు వాళ్ల కుటుంబాలకు ఆసరాగా నిలిచేలా చేశారని కొనియాడారు.

# ఢిల్లీకి మంత్రి లోకేశ్ కేంద్రమంత్రులతో వరుస భేటీలు



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులపై సంబంధిత కేంద్ర మంత్రులతో చర్చించేందుకు మంత్రి నారా లోకేశ్ (ఆదివారం) రాత్రి ఢిల్లీకి వెళ్లనున్నారు.(సోమవారం) పెండింగ్ ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులతో ఆయన భేటీ కానున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఏపీకి సెమీకండక్టర్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ విషయం గురించి కేంద్ర మంత్రులతో ప్రధాన చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు సమాచారం. మంత్రి నారా లోకేశ్ (సోమవారం) ఢిల్లీలో కేంద్ర మంత్రులతో వరస భేటీలు నిర్వహించనున్నారు. ఇప్పటికే.. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులపై సంబంధిత కేంద్ర మంత్రులతో చర్చించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం. సమావేశాల్లో భాగంగా రాష్ట్రానికి సెమీకండక్టర్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ మంజూరు చేసినందుకు కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలపనున్నారు. రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులపై కేంద్ర రోడ్డు రవాణా, రహదార్ల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి, ఓడరేవులు, జలరవాణాశాఖ మంత్రి సర్బానంద్ సోనోవాల్ సమావేశం కానున్నారు. అనంతరం వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌తో మంత్రి లోకేశ్ వరుస సమావేశాలు నిర్వహించనున్నారు. చర్చల్లో భాగంగా లోకేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున వివిధ ప్రతిపాదనలను కేంద్రమంత్రులకు అందజేయనున్నారు.

# ఈసీకి అన్ని పార్టీలు సమానమే.. రాజకీయ లబ్ధి కోసమే టార్గెట్ బిహార్ 'సర్' అంశంపై సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వ్యాఖ్యలు.



**బిహార్ :** ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై వస్తున్న విమర్శల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదివారం నేషనల్ మీడియా సెంటర్‌లో విలేకరుల సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రకారం.. 18 ఏళ్లు నిండిన ప్రతి భారత పౌరుడు ఓటరుగా మారాలని.. ఓటు వేయాలన్నారు. బిహార్‌లో ఆగస్టు ఒకటి నుంచి సెప్టెంబర్ ఒకటి వరకు సమయం ఇచ్చామన్నారు. ఇంకా 15 రోజుల సమయం ఉందన్నారు. దరఖాస్తు చేసుకోకుండా ఎలా ఓటు హక్కు వస్తుందని ఆయన ప్రశ్నించారు. చట్టం ప్రకారం ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల సంఘం ద్వారా నమోదవుతుందని అందరికీ తెలుసునన్నారు. అప్పుడు ఎన్నికల సంఘం రాజకీయ పార్టీల మధ్య వివక్షతను ఎలా చూపుతుందని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్‌కు అన్ని పార్టీలు సమానమేనని.. ఎవరైనా ఏ రాజకీయ పార్టీకి చెందినవారైనా ఎన్నికల సంఘం తన రాజ్యాంగ విధి నుంచి తప్పించుకోలేదన్నారు. గత రెండు దశాబ్దాలుగా దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఓటరు జాబితాలోని తప్పులను సరిదిద్దాలని డిమాండ్ చేస్తున్నాయన్నారు. అందు కోసమే ఎన్నికల సంఘం బిహార్ నుంచి ప్రత్యేక ఇంటెన్సివ్ సవరణను ప్రారంభించిందన్నారు. సర్ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులు, అన్ని రాజకీయ పార్టీలు నామినేట్ చేసిన 1.6 లక్షల మంది బీఎల్ఏలు కలిసి ముసాయిదా జాబితాను సిద్ధం చేశారన్నారు. బీహార్ సర్ ప్రక్రియ ప్రారంభమైన తర్వాత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న తొలి మీడియా సమావేశం ఇదేనన్నారు. ఎన్నికల కమిషన్ చరిత్రలో ఎన్నికలకు సంబంధించి అంశం గురించి కాకుండా ఏర్పాటు చేసిన తొలి విలేకరుల సమావేశం ఇదే కావొచ్చన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలన్నీ నిరాధారమైనవన్నారు. ఓటరు జాబితాను ప్రతి పార్టీ బూత్ లెవల్‌లో చూసుకుంటుందని.. సంస్కరణల్లో భాగంగానే బిహార్‌లో ఓటరు జాబితాను సవరిస్తున్నట్లు సీఈసీ తెలిపారు. ఈ సంస్కరణలో అన్ని పార్టీలు పాల్గొంటున్నాయని చెప్పారు. ఓటరు జాబితా తయారీలో స్పష్టమైన వైఖరిని అవలంభిస్తున్నామని, బిహార్‌లో ఏడుకోట్ల మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. అయితే, రాజ్యాంగ సంస్థలను అవమానించడం ఏమాత్రం సరికాదన్నారు. మిషన్ రీడబుల్ లిస్ట్‌తో ఓటర్ల గోప్యతకు భంగం వాటిల్లుతుందని.. ఇదిలావుంటే ఓటు హక్కుపై ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమంలో భాగంగా శనివారం రాహుల్‌గాంధీ 'లాపతా ఓటు' (గల్లంతైన ఓటు) పేరుతో 'ఎక్స్'లో ఒక వీడియోను షేర్ చేశారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగా పోరాడి, మన హక్కులను కాపాడుకుందామని రాహుల్ ఆ వీడియోలో పిలుపునిచ్చారు. 2019లో సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. బిహార్‌లో కొందరి ఫొటోలు మీడియాలో వచ్చాయని, ఓటర్ల వ్యక్తిగత గోప్యత కల్పించాల్సిన బాధ్యత మాదేనన్నారు. ఓట్ల చోరీ అంటూ ప్రచారం చేయడం రాజ్యాంగాన్ని అవమానించడమేనని, దుష్ప్రచారాల పట్ల మేం ఏమాత్రం భయపడమని.. ఎన్ని ఆరోపణలు వచ్చినా తాము పని చేసుకుంటూ వెళ్తామన్నారు. ఈసీ పారదర్శకంగా వ్యవహరిస్తోందన్నారు. ఓటర్ల జాబితాపై 28,370 మంది అభ్యంతరాలు వ్యక్తం చేశారన్నారు. ఓటరు జాబితాను బూత్ లెవల్ అధికారులు, పార్టీలు, ఏజెంట్లు కలిసి పరిశీలిస్తారన్నారు. అసత్య ప్రచారాలపట్ల ఏమాత్రం భయపడమని.. ఎంతగా దుష్ప్రచారం చేసినా తమ పని తాము చేసుకుంటూ ముందుకెళ్తామని..నకిలీ పేర్లు %-% బహుళ ఎంట్రీలు ఉన్నాయని ఆరోపించిన కాంగ్రెస్ వంటి పార్టీలకు మెషిన్-రీడబుల్ ఓటరు జాబితాలు ఎందుకు ఇవ్వలేదో జ్ఞానేష్ కుమార్ ప్రత్యేకంగా మాట్లాడారు. "ఇది ఓటరు గోప్యతను ఉల్లంఘిస్తుందని సుప్రీంకోర్టు ఇప్పటికే 2019 లోనే చెప్పింది" అని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ పేరు చెప్పకుండానే, కొంతమంది ఓటర్లు బహుళ చోట్ల నమోదు చేసుకున్నారని కాంగ్రెస్ ఎంపీలు ఈసీ తలుపులు అందరికీ తెలిచే ఉంటాయన్నారు. పార్టీలు, నేతల పట్ల మాకు భేదభావాలు.. పక్షపాతాలు ఉండవని సీఈసీ స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసమే ఓటర్లను టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. బిహార్‌లో ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందిస్తున్నామన్న ఆయన.. ఓటరు జాబితాలో ఇన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఓట్ల చోరీ సాధ్యమా? అని ప్రశ్నించారు.

# ఏయూ మాజీ రిజిస్ట్రార్లకు అరెస్ట్ వారెంట్ జారీ





**విశాఖపట్నం, ఆగస్టు 17:** ఆంధ్ర యూనివర్సిటీకి చెందిన ముగ్గురు పూర్వ రిజిస్ట్రార్‌లకు అరెస్ట్ వారెంట్ జారీ అయింది. కోర్టు ఆదేశాలు ధిక్కరించినందుకు ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జి రామకృష్ణ ఈ అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. సీనియర్ కౌన్సిల్ డీవీ సీతారామమూర్తి, న్యాయవాది అశ్వినీకుమార్ వాదనలను పరిగణలోకి తీసుకున్న అనంతరం న్యాయమూర్తి ఈ ఆదేశాలు జారీ చేశారు. ఆంధ్ర యూనివర్సిటీకి చెందిన పూర్వ రిజిస్ట్రార్లు వెలగపూడి ఉమామహేశ్వరరావు, కే. నిరంజన్, వడ్డాది కృష్ణమోహన్ కోర్టుకు గైర్హాజరు కావడంతో న్యాయమూర్తి ఈ అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. ఆంధ్రయూనివర్సిటీ రంగస్థలా విభాగానికి చెందిన ముగ్గురు అధ్యాపకులు తమ ఉద్యోగాలు క్రమబద్దీకరణ చేయాలని కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. రంగస్థల విభాగానికి చెందిన శాశ్వత అధ్యాపకులు అంతా 1999లోనే రిటైరు అయ్యారు. ఈ నేపథ్యంలో నాటి ఏయూ వైస్ చాన్సలర్ రొక్కం రాధాకృష్ణతోపాటు రిజిస్ట్రార్ జె.ఎం.నాయుడు.. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఆమోదంతో ముగ్గురు అధ్యాపకులను రంగస్థల విభాగంలోకి తీసుకున్నారు. అలా అధ్యాపకుల్లాగా మల్లెల రాజేంద్ర ప్రసాద్, మరపట్ల భాస్కరావు, మీగడ శిశిభూషణ్‌లు విధుల్లో చేరారు. అనంతరం వీరిని రెగ్యులరైజ్ చేయలేదు. పే స్కేల్ సైతం అమలు చేయలేదు. దీంతో 2011లో వీరు ముగ్గురు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు విచారించిన హైకోర్టు 2016లో వీరిని బడ్జెట్ వేకెన్సీలలో రెగ్యులరైజ్ చేయాలని ఆదేశించింది. అందుకు గడువు సైతం విధించింది. దీంతో అప్పటి వైస్ చాన్సలర్ జి.ఎస్.ఎన్. రాజు వీరి అంశాన్ని త్వరితగతిన అమలు చేయాలని ఆదేశించారు. కానీ నాటి వీసీ ఆదేశాలను అప్పటి రిజిస్ట్రార్లు పరిగణలోకి తీసుకోలేదు. అంతేకాకుండా ఫుల్ బెంచ్ అపీల్‌కు వెళ్లారు. యూనివర్సిటీ వాదనలను ఫుల్ బెంచ్ పరిగణలోకి తీసుకోలేదు. ఆ తర్వాత రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన కె నిరంజన్ సైతం ఆ అంశంపై సుప్రీంకోర్టుకు వెళ్లారు. హైకోర్టు వాదనలు పట్టించుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నిరంజన్‌తో పాటు ఆ తర్వాత ఆ బాధ్యతలు చేపట్టిన వారు.. సైతం కోర్టు ఆదేశాలను బేఖాతరు చేశారు. కోర్టు ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇచ్చినా.. వాటిని పట్టించుకోలేదు. ఉద్దేశ్య పూర్వకంగానే ఈ రిజిస్ట్రార్లు.. ఈ విధంగా వ్యవహరిస్తున్నారని కోర్టు భావించి.. ఆగస్ట్ 14న తమ ముందు హాజరు కావాలని ఆదేశించింది. అయినా వీరు.. ఆ ఆదేశాలు పట్టించుకోలేదు. దీంతో వారిని అరెస్ట్ చేయాలని కోర్టు ఆదేశించింది.

# మేం కన్నెర్ర చేస్తే టీడీపీ ఉండదు




**అనంతపురం:** జూనియర్ ఎన్టీఆర్‌పై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో దుమారం రేపుతున్నాయి. ఆయన జూనియర్ ఎన్టీఆర్‌ను తిట్టిన ఆడియో క్లిప్ వైరల్ కావడంతో ఫ్యాన్స్ ఆగ్రహంతో ఊగిపోతున్నారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా అనంతపురం శ్రీనగర్ కాలనీలోని టీడీపీ ఆఫీసు ఎదుట ఆందోళనకు దిగారు. దగ్గుబాటి ప్రసాద్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని అక్కడే బైఠాయించి, నినాదాలు చేశారు. ఆఫీసు ముందు, నగరంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ఫ్లెక్సీలను చింపేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ మాట్లాడుతూ.. జూనియర్ ఎన్టీఆర్ జోలికి వస్తే సహించేది లేదని తెలిపారు. నందమూరి ఫ్యాన్స్ లేనిదే టీడీపీ లేదని తెలిపారు. మేం కన్నెర్ర చేస్తే తెలుగు దేశం పార్టీనే ఉండదని హెచ్చరించారు. జూనియర్ ఎన్టీఆర్ మొహం చూసి ఓట్లేస్తే ఎమ్మెల్యేగా గెలిచావని దగ్గుబాటి ప్రసాద్‌పై మండిపడ్డారు. దగ్గుబాటి ప్రసాద్ ఆడియో వైరల్ కావడంతో.. అది ఏఐ వీడియో అని ఆయన ఖండించారు. అది ఫేక్ ఆడియో అయినప్పటికీ.. ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కు క్షమాపణలు చెబుతున్నానని తెలిపారు. కానీ ఎమ్మెల్యే క్షమాపణలపైనా నందమూరి అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ఆడియో క్లిప్‌లో ఉన్న వాయిస్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్‌దేనని స్పష్టం చేశారు. నాలుగు గోడల మధ్య చెప్పే క్షమాపణలు మాకు అక్కర్లేదని ఎన్టీఆర్ ఫ్యాన్స్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే బహిరంగంగా వచ్చి అందరి మధ్యలో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే డైరెక్ట్ ఎటాక్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. మా అన్న ఏ రోజూ రాజకీయాల్లో తలదూర్చలేదు.. ఒక వేళ మా అన్న రాజకీయాల్లోకి వచ్చి ఉంటే మీరు ఎమ్మెల్యేలు అయ్యే వాళ్లా అంటూ మండిపడ్డారు. కాగా, ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ అందుబాటులో లేరని.. ఆయన వచ్చాక బహిరంగ క్షమాపణలు చెప్పిస్తానని ఎమ్మెల్యే ప్రధాన అనుచరుగు గంగారాం హామీ ఇచ్చారు. దీంతో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఆందోళన విరమించారు.

# సెప్టెంబరు 5 నుంచి 7వ తేదీ వరకు శ్రీ పద్మావతి అమ్మవారి పవిత్రోత్సవాలు



**తిరుపతి :** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో సెప్టెంబరు 5 నుంచి 7వ తేదీ వరకు మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నామని టీటీడీ ఆలయ అధికారులు వెల్లడించారు . ఈ ఉత్సవాలకు సెప్టెంబరు 2న సాయంత్రం విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఆలయంలో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక జరిగే దోషాలతో ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ పవిత్రోత్సవాలలో ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా సెప్టెంబరు 5న పవిత్రప్రతిష్ఠ, 6న పవిత్ర సమర్పణ, 7న పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. రూ.750 చెల్లించి గృహస్తులు ఒక రోజు పవిత్రోత్సవాల ఆర్జిత సేవలో పాల్గొనవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా గృహస్తులకు 2 లడ్డూలు, 2 వడలు బహుమానంగా అందజేస్తామన్నారు. సెప్టెంబర్ 2న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంసెప్టెంబరు 2న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 4న అంకు రార్పణ సందర్భంగా తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. 5న అభిషేకానంతర దర్శనం, లక్ష్మీ పూజ సేవలను , 5, 6,7 తేదీలలో కల్యాణోత్స వం, బ్రేక్ దర్శనం,ఆశీర్వచనం, కుంకుమార్చన, ఊంజల్‌సేవను రద్దు చేసినట్లు టీటీడీ అధికారులు తెలిపారు.

# ఏపీలో ఉగ్రలింకుల కలకలం



**హైదరాబాద్, :** ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లా ధర్మవరంలో నూర్ మహమ్మద్ షేక్(40) పాకిస్తాన్ ఉగ్రసంస్థలతో లింకులు కలిగి ఉండటం తీవ్ర కలకలం రేపింది. ఎన్ఐఏ, కౌంటర్ ఇంటెలిజెన్స్ నుంచి పక్కా సమాచారంతో ధర్మవరం పోలీసులు అప్రమత్తమై నూర్ మహమ్మద్‌పై నిఘా ఉంచారు. నిందితుడు జైషే మహమ్మద్ సంస్థకు చెందిన వాట్సాప్ గ్రూపుల్లో సభ్యుడిగా ఉన్నాడని, అందులోని నంబర్లకు వాట్సాప్ చాటింగ్, కాల్స్ చేసినట్టు నిఘాసంస్థలు గుర్తించాయి. ముస్లిం యువతను ఉగ్రవాదం వైపు మళ్లించేలా వ్యాఖ్యలు చేసినట్టు ధ్రువీకరించారు. శుక్రవారం రాత్రి నిందితుడి ఇంటి వద్ద రెక్కీ నిర్వహించిన పోలీసులు ఆ ఇంట్లో సోదాలు చేసి.. పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 75
Monday,august,18,2025



# ఈ బ్యాంకులో పనిచేసేది మొత్తం పిల్లలే

## - బడిలో బ్యాంకు



గుజరాత్ :అదో బ్యాంకు! అందులో విద్యార్థులే ఉద్యోగులు. వారే ఎంచక్కా బ్యాంకు కార్యకలాపాలన్నీ నిర్వహిస్తారు. ఒక్కమాటలో చెప్పాలంటే పిల్లల కోసం పిల్లలే తమ పాఠశాలలో నడుపుతున్న బ్యాంకు అది.గుజరాత్‌లోని ఖేడా జిల్లాకు చెందిన కాజీపురా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, బడి పిల్లలకు పాఠాలతో పాటు డబ్బు పొదుపు చేయడం కూడా నేర్పిస్తున్నారు. ఇందుకోసం స్కూల్‌లోని ఒక ఖాళీ గదిని బ్యాంకుగా మార్చి, దానికి 'బ్యాంక్ ఆఫ్ కాజీపురా' అని పేరు పెట్టారు. ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు నిర్దేశించిన సమయంలో ప్రతీరోజూ డబ్బులు తీసుకోవడం, జమ చేయడం, రశీదులివ్వడం చేస్తుంటారు. మేనేజర్, క్యాషియర్‌గా కూడా వారే వ్యవహరిస్తారు.గతంలో పాకెట్‌మనీతో బడి బయట ఉన్న దుకాణాల్లో విపరీతంగా చిరుతిళ్లు కొనుక్కునేవారు విద్యార్థులు. బడిలో బ్యాంకు ఏర్పాటు చేసిన తర్వాత జంక్ ఫుడ్ తినడం బాగా తగ్గించేశారట. పిల్లలు పోటీపడి మరీ ఇంట్లో ఇచ్చిన పాకెట్‌మనీలో కొంత మొత్తాన్ని ఈ బ్యాంకులో దాచుకుంటున్నారు. తమ ఖాతాల్లోని డబ్బులను వారు ఎప్పుడంటే అప్పుడు విత్‌డ్రా చేసుకోవచ్చు. కాకపోతే, ఎందుకోసం తీసుకుంటున్నారో తెలుపుతూ, ఒక చలాన్ నింపి ఇవ్వాల్సి ఉంటుంది. ఈ బ్యాంకులో మొత్తం 242 ఖాతాలున్నాయి. ఆయా పొదుపు ఖాతాలపై వార్షికంగా 8 శాతం దాకా వడ్డీ అందించడం విశేషం.

# చేసిన పనికి శిక్ష ఇదేనంటూ 65 ఏండ్ల తల్లిపై కుమారుడి లైంగికదాడి




**న్యూఢిల్లీ:** దేశరాజధాని ఢిల్లీలో దారుణం చోటుచేసుకున్నది. వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో కన్న తల్లిపై అఘాయిత్యానికి పాల్పడ్డాడో యువకుడు. గతంలో ఆమె చేసిన తప్పుకు ఇది శిక్ష అని పేర్కొంటూ ఆమెపై రెండుసార్లు లైంగికదాడి చేశాడు. సెంట్రల్ ఢిల్లీలోని హౌజ్ ఖాజీ ప్రాంతంలో బాధితురాలి కుటుంబం నివాసం ఉంటున్నది. ఆమె భర్త రిటైర్డ్ ఉద్యోగి. ఆమెకు ఇద్దరు కుమార్తెలు, 39 ఏండ్ల కొడుకు ఉన్నారు. పెద్ద కుమార్తెకు వివాహం కాగా, ఆమె అదే పరిసరాల్లో తన భర్త, అత్తమామలతో ఫాటు ఉంటోంది. అయితే జూలై 17న బాధితురాలు, ఆమె భర్త , చిన్న కుమార్తె సౌదీ అరేబియాకు వెళ్లారు. ఈ సమయంలో నిందితుడు తన తండ్రికి ఫోన్ చేసి, వారిని వెంటనే ఢిల్లీకి తిరిగి రమ్మని కోరాడు. తల్లికి విడాకులు ఇవ్వాలని, ఆమెకు కొన్నేళ్లుగా ఇతరులతో వివాహేతర సంబంధాలు ఉన్నాయని చెప్పాడు. తరువాత కూడా కుమారుడు ఇదే తరహాలో తండ్రికి ఫోన్లు చేస్తూ వచ్చాడు. ఈ నెల ఒకటిన యాత్ర ముగించుకుని వారు ఢిల్లీకి తిరిగి వచ్చారు. ఈ క్రమంలో తల్లిని ఒక గదిలోకి తీసుకెళ్లిన కుమారుడు.. ఆమెపై దాడి చేశాడు. ఆ తర్వాత లైంగిక దాడికి పాల్పడ్డాడు.కుమారుని ప్రవర్తనకు భయపడిన ఆ తల్లి పెద్ద కుమార్తె ఇంటికి వెళ్లింది. ఆగస్టు 11న తిరిగి తమ ఇంటికి వచ్చింది. ఆరోజు రాత్రి 9.30 గంటల సమయంలో, నిందితుడు తన తల్లితో ఏకాంతంగా మాట్లాడాలని చెప్పి ఓ గదిలోకి తీసుకెళ్లాడు. అనంతరం ఆమెను బంధించాడు. గతంలో ఆమె చేసిన తప్పుకు శిక్షిస్తున్నానని కుటుంబ సభ్యులతో చెప్పాడు. ఈ నెల 14న తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో ఆమె ఉంటున్న గదిలోకి వెళ్లిన నిందితుడు.. ఆమెపై మరోసారి లైంగికదాడికి పాల్పడ్డాడు.

# ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతు ప్రకటించిన దక్షిణ కొరియా.



**పహల్గామ్** :ఉగ్రదాడి, ఉగ్రవాదంపై పోరాటంలో దక్షిణ కొరియా విదేశాంగ మంత్రి చో హ్యూన్ భారత్‌కు సంఘీభావం ప్రకటించారు. భారత ప్రభుత్వం, ప్రజలతో తమ దేశం నిలుస్తుందని పేర్కొన్నారు. జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చో హ్యూన్ దక్షిణ కొరియా ఉగ్రవాదాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ విషయంలో తాము చాలా కఠినంగా, దృఢంగా ఉన్నామన్నారు. ఏదైనా ఉగ్రవాద దాడిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామన్నారు. భారత ప్రభుత్వం, భారత ప్రజలతో ఉంటామన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడికి భారత్ ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 22 పహల్గామ్ దాడిలో ఉగ్రవాదులు 26 మంది దారుణంగా హతమార్చిన విషయం తెలిసిందే.మే 7న భారత్ సిందూర్‌ను ఆపరేషన్ చేపట్టగా.. వందలాది మంది ఉగ్రవాదులు హతమయ్యారు. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని.. ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై భారతదేశం ఖచ్చితమైన దాడులు చేసింది. పాకిస్తాన్ దుస్సాహసానికి భారతదేశం దీటుగా స్పందించింది. దాడులను తిప్పికొడుతూ వైమానిక స్థావరాలపై విరుచుకుపడింది. అంతకు ముందు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ చో హ్యూన్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిని దక్షిణ కొరియా ఖండించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సియోల్‌ను సందర్శించిన భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందంతో చాలా మంచి సమావేశాలు జరిగాయని ఆయన గుర్తు చేసుకున్నారు. జైశంకర్ మాట్లాడుతూ 'ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని దక్షిణ కొరియా ఖండించినందుకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అలాగే మా పార్లమెంటరీ ప్రతినిధి బృందం సియోల్‌కు వెళ్ళినప్పుడు, వారు చాలా మంచి సమావేశాలు జరిగాయని నేను భావిస్తున్నాను. మీరే వారిని కలవడానికి ప్రయత్నించారు.

# గుజరాత్‌లో ఘోర రోడ్డు ప్రమాదం రెండు వాహనాలు ఢీకొని ఏడుగురు సజీవ దహనం



**గుజరాత్** : సురేంద్రనగర్ జిల్లాలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కనీసం ఏడుగురు మరణించారు. దేదాదర గ్రామం సమీపంలో స్విఫ్ట్ డిజైర్ కారు, టాటా హారియర్ ఎస్‌యూవీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందని పోలీసు అధికారులు ధ్రువీకరించారు. ఈ ప్రమాదం చాలా తీవ్రంగా ఉండడం వెంటనే వాహనాన్ని మంటలు అలుముకున్నాయి. వాహనంలోనే ప్రయాణికులంతా చిక్కుకుపోయారు. సమాచారం మేరకు మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ఘటన జరిగినట్లు సమాచారం. ప్రమాదం తీవ్రత నేపథ్యంలో డిజైర్ వాహనంలో ఉన్న ప్రయాణికులంతా మృతి చెందినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. గాయపడ్డ వారిని రక్షించి అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు.స్థానికులు డిజైర్ వాహనంలో ఉన్న వారిని కాపాడేందుకు ప్రయత్నించినా మంటల్లో ఏడుగురు కాలిపోయినట్లు పోలీసులు పేర్కొన్నారు. వాధ్వన్ పోలీస్ స్టేషన్ నుంచి ఇన్‌స్పెక్టర్ పీబీ జడేజా మాట్లాడుతూ.. 'దేదాదర గ్రామం సమీపంలో మధ్యాహ్నం 3.30 గంటలకు జరిగిన సంఘటన తర్వాత కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు వ్యక్తులు సజీవ దహనమయ్యారని.. ఎస్‌యూవీలో ఉన్న ముగ్గురు స్వల్ప గాయాలతో బయటపడ్డారని చెప్పారు. ఈ ఘటనతో రద్దీగా ఉండే హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. వాహనాలు వేగంగా ఉండడం వల్లే అదుపు తప్పి ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నట్లుగా అనుమానిస్తున్నారు. దాంతో మంటలు చెలరేగాయని పలువురు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

# బిహార్ ఎన్నికలు కొత్త కుట్ర: ఎంపీ రాహుల్ గాంధీ



**పాట్నా, ఆగస్ట్ 17:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం కొత్త కుట్ర జరుగుతోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆదివారం బిహార్‌లోని సాసారాంలో ఓట్ అధికార్ యాత్రను ఆయన ప్రారంభించారు. అంతకు ముందు రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘంపై ఆయన తీవ్ర ఆరోపణలు సంధించారు. బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజ్ (ఎస్ఐఆర్) ద్వారా ఓట్లను తొలగించడం, జోడించడం ద్వారా ఎన్నికల్లో ఓట్లను దొంగిలించడానికి కొత్త కుట్ర జరుగుతోందని విమర్శించారు.రాజ్యాంగాన్ని రక్షించేందుకే తాను ఈ యాత్ర చేపట్టినట్లు ఆయన వివరించారు. దేశవ్యాప్తంగా జరిగిన అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఇలాగే ఓట్లు చోరీకి గురయ్యాయని ఆందోళన చెందారు. బిహార్‌లో ఎస్ఐఆర్ ద్వారా ఓట్ల దొంగిలించేందుకు కుట్ర జరుగుతుందని మండిపడ్డారు. దీని ద్వారా దేశ ప్రజలకు ఎన్నికల సంఘం ఎలా ఓట్లను చోరీ చేస్తుందో అర్థమవుతుందని చెప్పారు.అయితే ఓటు చోరీపై తాను ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించిన తర్వాత.. అఫిడవిట్ సమర్పించాలని తనను ఎన్నికల సంఘం కోరిందన్నారు. కానీ బీజేపీ నేతలు చేసిన ఆరోపణలపై మాత్రం ఎన్నికల సంఘం స్పందించ లేదన్నారు. బిహార్‌లో ఓట్లు చోరీని తాము అనుమతించబోమని ఆయన స్పష్టం చేశారు. పేదవారికి ఓటు ఒకటే అధికారమని తెలిపారు. వారి ఓటును లాక్కొనే అధికారం ఎవరికి లేదన్నారు.ఇక ప్రతి ఎన్నికల్లో బీజేపీనే ఘన విజయం సాధిస్తుందని తెలిపారు. మహారాష్ట్రతోపాటు పలు ఎన్నికల్లో ఇండియా కూటమి ఘన విజయం సాధిస్తుందని పలు ఒపినియన్ పోల్స్ స్పష్టం చేశాయని గుర్తు చేశారు. 2024, సార్వత్రిక ఎన్నికల్లోనే కాదు.. అంతకు ముందు జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఇండియా కూటమిదే అధికారమని తేల్చి చెప్పాయని పేర్కొన్నారు. కానీ ఆ ఎన్నికలన్నింటిలో బీజేపీ భాగస్వామ్య పక్షాలే గెలిచాయని వివరించారు.దాదాపు కోటి ఓట్లను కొత్తగా ఓటర్ల జాబితాలో చేర్చడం ద్వారా ఈ గెలుపు సాధ్యమైందని ఎంపీ రాహుల్ గాంధీ వివరించారు. అయితే బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణకు వ్యతిరేకంగా ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఆందోళన చేస్తాయని తెలిపారు. మరికొన్ని నెలల్లో జరగనున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని పేర్కొన్నారు. వాటి లక్ష్యంగా ఓటు హక్కు తొలగించేందుకు ఎన్నికల సంఘం తన వంతు ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జమ్మూకాశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్‌ల విలయం అసలెందుకిలా జరుగుతోంది



**జమ్మూకాశ్మీర్:** జమ్మూకాశ్మీర్‌లో గత కొన్ని రోజుల నుంచి క్లౌడ్ బరస్ట్‌లు వరుస విషాదాలకు దారి తీస్తున్నాయి. గత గురువారం కిస్త్‌వార్‌లోని చషోటి గ్రామంలో క్లౌడ్ బరస్ట్ చోటుచేసుకుంది. దీంతో 60 మంది చనిపోయారు. శనివారం కథువా జిల్లాలో క్లౌడ్ బరస్ట్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో నలుగురు చనిపోయారు. ఇలా జమ్మూకాశ్మీర్‌లో విలయం సృష్టిస్తున్న క్లౌడ్ బరస్ట్ అంటే ఏమిటి? ఎందుకు వస్తాయి? ఇప్పుడు తెలుసుకుందాం.క్లౌడ్ బరస్ట్ అంటే ఏమిటి?అతి తక్కువ సమయంలో, అతి తక్కువ భౌగోళిక ప్రాంతంలో, అతి ఎక్కువ వర్షపాతం పడటాన్ని 'క్లౌడ్ బరస్ట్' అంటారు. 20 నుంచి 30 చదరపు కిలోమీటర్ల పరిధిలో గంటలకు 10 సెంటీ మీటర్ల వర్షపాతం పడితే దాన్ని క్లౌడ్ బరస్ట్ అంటారు. ఒక్కోసారి ఉరుములు, పిడుగులతో భారీ స్థాయిలో కురిసే వర్షాల కారణంగా వరదలు సైతం వస్తుంటాయి. స్వల్ప పరిధిలో రెండు గంటల వ్యవధిలో 5 సెంటీమీటర్లు లేదా అంతకంటే ఎక్కువ వర్షపాతం పడితే మినీ క్లౌడ్ బరస్ట్ అంటారు. అయితే, తక్కువ సమయంలో కురిసే అన్ని భారీ వర్షాలను క్లౌడ్ బరస్ట్‌లు అనలేము. కొన్ని వాతావరణ పరిస్థితులు ఉంటేనే క్లౌడ్ బరస్ట్ అంటాము ఎలా ఏర్పడతాయి?రుతు పవనాలు దేశంలోకి ప్రవేశించినపుడు అరేబియా సముద్రంలోనుంచి తేమతో కూడిన గాలులు వీస్తాయి. ఇవి అధిక తేమ కలిగిన మేఘాలుగా మారతాయి. వాతావరణంలో వేడి వల్ల ఈ మేఘాలు కరుగుతూ ఉంటాయి. అలా కరిగి, కరిగి మేఘాలు బరువెక్కుతాయి. ఏదో ఒక చోట పేలిపోతాయి. అలా తక్కువ ప్రాంతంలో, తక్కువ సమయంలో భారీ వర్షం పడి వినాశనం జరుగుతుంది. అయితే, క్లౌడ్ బరస్ట్‌లు ఎప్పుడు? ఎక్కడ అవుతాయి అన్నది అంచనా వేయలేము.ఇండియాలో క్లౌడ్ బరస్ట్ విషాదాలు.. 1970లో ఉత్తరాఖండ్‌లోని అలకనందా లోయలో క్లౌడ్ బరస్ట్ కారణంగా భారీ విధ్వంసం జరిగింది. అలకనందా నదికి వరద నీరు పొటెత్తటంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. 1993లో ఉత్తరాఖండ్‌లోని పితోరాఘర్ జిల్లా, మల్ప గ్రామంలో క్లౌడ్ బరస్ట్ కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో కైలాష్ మానస సరోవర్ యాత్రకు వెళుతున్న భక్తులు చాలా మంది చనిపోయారు.2003 నుంచి 2004 మధ్య కాలంలో ఉత్తరాఖండ్‌లోని కులు, చమలీ ఏరియాలో మినీ క్లౌడ్ బరస్ట్ చోటుచేసుకుంది. దీంతో కొండ ప్రాంతంలో ఆస్తి నష్టం సంభవించింది.2010లో లడఖ్‌లోని లేహ్‌లో క్లౌడ్ బరస్ట్ కారణంగా పెను విషాదం చోటుచేసుకుంది. దాదాపు 200 మంది చనిపోయారు. వందల మంది గాయపడ్డారు.2022 జమ్మూకాశ్మీర్‌లో అమర్‌నాథ్ గుహ దగ్గర క్లౌడ్ బరస్ట్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో పలువురు చనిపోయారు.

# బాత్రూంలో జారిపడి విద్యాశాఖ మంత్రి కన్నుమూత



**రాంచీ, ఆగస్ట్ 17:** జార?ండ్ విద్యాశాఖ మంత్రి రాందాస్ సోరెన్ (62) అనారోగ్యంతో శుక్రవారం (ఆగస్ట్ 15) మరణించారు. న్యూఢిల్లీలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుది శ్వాస విడిచారు. ఈ మేరకు ఆయన కుమారుడు సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. 'నా తండ్రి ఇప్పుడు మన మధ్య లేరని చాలా బాధతో మీ అందరికీ తెలియజేస్తున్నాను' అని ట్వీట్ చేశారు. ఆగస్ట్ 2న రాందాస్ తన నివాసంలో బాత్రూంలో జారి పడ్డారు. సోరెన్ మెదడుకు తీవ్ర గాయం కావడంతో పాటు రక్తం గడ్డకట్టినట్లు వైద్యులు తెలిపారు. దీంతో అదే రోజు అత్యవసర చికిత్స కోసం ఢిల్లీలోని అపోలో ఆసుపత్రికి హెలికాప్టర్ ద్వారా తరలించారు.అప్పటి నుంచి ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యం క్షీణించి మృత్యువాత పడ్డారు. రాందాస్ సోరెన్ మృతికి నివాళిగా జార?ండ్ ప్రభుత్వం ఒకరోజు సంతాపం దినంగా ప్రకటించింది. రోజుల వ్యవధిలోనే ఇద్దరు కీలక నేతలు మరణించడంతో జార?ండ్ రాజకీయాల్లో విషాదచాయలు అలుముకున్నాయి. సోరెన్ మృతిపట్ల పలువురు రాజకీయ నేతలు సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలుపుతున్నారు. కాగా సోరెన్ అనారోగ్యం కారణంగా వర్షాకాల సమావేశంలో విద్య, అక్షరాస్యత శాఖ బాధ్యతలను సుదివ్య కుమార్ సోనుకు అప్పగించిన సంగతి తెలిసిందే. సోరెన్‌కు ముగ్గురు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు.ఇదీ సోరెన్ రాజకీయ ప్రస్థానం..1963, జనవరి 1న తూర్పు సింగ్‌భూమ్ జిల్లాలోని ఘోరబంద గ్రామంలో జన్మించిన సోరెన్ మధ్యతరగతి రైతు కుటుంబం నుంచి వచ్చారు. ఘోరబంద పంచాయతీ గ్రామ ప్రధాన్‌గా తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించిన సోరెన్.. అంచెలంచెలుగా ఎదిగి హేమంత్ సోరెన్ నేతృత్వంలోని మంత్రివర్గంలో అత్యంత ప్రభావవంతమైన మంత్రులలో ఒకరిగా ఎదిగారు.1990లో ఆయన పార్టీకి జంషెడ్‌పూర్ అధ్యక్షుడయ్యారు. ఆ తర్వాత ఘట్‌శిల అసెంబ్లీ స్థానం నుంచి 2005 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు యత్నించారు. కానీ ఆ సీటు జెఎంఎం కూటమి భాగస్వామి అయిన కాంగ్రెస్‌కు దక్కింది. అయితే ఆయన స్వతం త్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం సోరెన్ 2009 అసెంబ్లీ ఎన్నికల్లో ఘట్శిల నుంచి పోటీ చేసి మొదటిసారి జార?ండ్ అసెంబ్లీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014లో బీజేపీ అభ్యర్థి లక్ష్మణ్ తుడు చేతిలో ఆయన ఓటమి పాలయ్యారు. 2019లో తిరిగి ఆ సీటును కైవసం చేసుకున్నారు. 2024లో మాజీ ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్ కుమారుడు, బీజేపీకి చెందిన బాబులాల్ సోరెన్‌ను ఓడించి.. సోరెన్ మూడోసారి కూడా ఇదే స్థానాన్ని గెలుచుకున్నారు. హేమంత్ సోరెన్ నేతృత్వంలోని కేబినెట్లో విద్యా, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు.

# ఆసుపత్రిలో చేరిన నవీన్ పట్నాయక్



**భువనేశ్వర్:** ఒడిశామాజీ ముఖ్యమంత్రి, బీజేడీ చీఫ్ నవీన్ పట్నాయక్ భువనేశ్వర్‌లోని ఎస్‌యూఎం అల్టిమేట్ మెడికేర్‌లో చేరారు. డీహైడ్రేషన్‌తో బాధపడుతుండటంతో ఆదివారం సాయంత్రం 5.15 గంటలకు ఆయనను ఆసుపత్రిలో చేర్చారు. చికిత్సకు సహకరిస్తున్నారని, ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందిస్తున్నారునవీన్ పట్నాయక్ ఆదివారంనాడు తనకు అసౌకర్యంగా ఉందని చెప్పడంతో వైద్యుల బృందం ఆయన ఇంటికి వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించింది. అనంతరం ఆయనను మెడికేర్ ఆసుపత్రిలో చేర్చారు. 78 ఏళ్ల నవీన్ పట్నాయక్ సర్వికల్ ఆర్థరైటిస్‌కు ఇటీవల ముంబైలో స్పైనల్ సర్జరీ చేయించుకున్నారు.జూలై 12న తిరిగి ఒడిశా చేరుకున్నారు. 21 రోజుల చికిత్స తర్వాత భువనేశ్వర్ చేరుకున్న ఆయనకు ఘనమైన స్వాగతం లభించింది. వందలాది మంది బీజేడీ మద్దతుదారులు జెండాలు ఊపుతూ 'జై జగన్నాథ్' అంటూ తమ నేతకు స్వాగతం పలికారు.

# భారత్-అమెరికా మధ్య జరగాల్సిన ఆరో విడత వాణిజ్య చర్చలు వాయిదా తప్పదా



భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం చాలా రోజులుగా చర్చలు జరుగుతున్నాయి. ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య వాణిజ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి, ఆర్థిక సంబంధాలను మెరుగుపరచడానికి ఉద్దేశించింది. ఇప్పటికే ఐదు రౌండ్ల చర్చలు పూర్తయ్యాయి, ఆగస్టు 25 నుంచి 29 వరకు ఆరో రౌండ్ చర్చల కోసం అమెరికా బృందం భారత్‌కు రావాల్సి ఉంది. కానీ, తాజా నివేదికల ప్రకారం ఈ సందర్శన వాయిదా పడే అవకాశం ఉందట.ఎందుకు వాయిదాఓ అధికారి తన పేరు వెల్లడించకుండా ఈ సందర్శన మళ్లీ షెడ్యూల్ చేయబడే అవకాశం ఉందని మీడియాకు తెలిపారు. అంటే, ఇప్పట్లో ఈ చర్చలు జరిగేలా లేవని తెలుస్తోంది. ఈ వాయిదా వెనుక కొన్ని ఆసక్తికరమైన కారణాలు ఉన్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత్‌పై 50 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. ఇందులో 25 శాతం అదనపు సుంకాలు భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందనే కారణంతో విధించబడ్డాయి. ఈ ప్రకటన రెండు దేశాల మధ్య చర్చలకు కొంత ఒత్తిడిని తెచ్చినట్లు కనిపిస్తోంది.అమెరికా మాత్రం..అమెరికా భారత్‌లో డైరీ, వ్యవసాయ రంగాల్లో తమ ఉత్పత్తులకు మరింత మార్కెట్ యాక్సెస్ కావాలని కోరుతోంది. కానీ, ఈ రంగాలు భారత్‌లో చాలా సున్నితమైనవి. భారత ప్రభుత్వం మాత్రం రైతులు, పశుపోషకుల ప్రయోజనాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోమని స్పష్టం చేసింది. ఎందుకంటే ఈ రంగాలు చిన్న, సన్నకారు రైతుల జీవనాధారానికి ముడిపడి ఉన్నాయి. అందుకే, అమెరికా డిమాండ్లను అంగీకరించడం భారత్‌కు అంత ఈజీ కాదు.వారి లక్ష్యం ఏంటి?భారత్, అమెరికా రెండూ కలిసి 2030 నాటికి తమ ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చాలని ప్లాన్ చేస్తున్నాయి. ప్రస్తుతం ఈ వాణిజ్యం 191 బిలియన్ డాలర్ల వద్ద ఉంది. అంటే, దాదాపు రెట్టింపు కంటే ఎక్కువగా పెంచాలన్నమాట. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఈ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చాలా కీలకం. భారత్ తన రైతుల ప్రయోజనాలను కాపాడుకోవడానికి పట్టుబడుతోంది. అదే సమయంలో అమెరికా తమ వాణిజ్య లక్ష్యాలను సాధించాలని చూస్తోంది. ఈ రెండు లక్ష్యాల మధ్య బ్యాలెన్స్ కుదిరేందుకు మరింత సమయం పట్టే అవకాశం ఉంది.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 75
Monday,august,18,2025
సోమవారం,
ఆగష్టు 18, 2025
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# వచ్చే నెలలో ఆసియా కప్ మిస్టరీ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా వచ్చేస్తున్నాడు




టీమిండియా స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా వచ్చే నెలలో జరుగనున్న ఆసియా కప్ ఆడనున్నాడు. ఈ మేరకు అందుబాటులో ఉంటానని సెలెక్టర్లకు సమాచారం అందించి నట్లు సమాచారం. అజిత్ అగార్కర్ నేతృత్వం లోని సెలక్షన్ కమిటీ ఆగస్టు 19న ముంబ యిలో సమావేశమై ఆసియా కప్ కోసం 15 మందితో జట్టును ఎంపిక చేయనున్నట్లు బీసీసీ ఐ వర్గాలు తెలిపాయి. ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యూఏఈ వేదికగా జరుగనున్నది. ఈ సారి ఈ టోర్నమెంట్ టి20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఆసియా కప్ ఆడుతానని బుమ్రా సెలెక్టర్లకు చెప్పినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ వారం చివరలో సెలక్షన్ కమిటీ సభ్యులు సమావేశమై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. చివరిగా ఇంగ్లండ్‌తో టెస్టుల్లో..బుమ్రా చివ రిసారిగా ఇంగ్లండ్ పర్యటనలో ఐదు టెస్టుల మ్యాచుల్లో మూడు మాత్రమే ఆడిన విషయం తెలిసింది. పని భారం నేపథ్యంలో కేవలం మూడు మ్యాచులు ఆడాడు. అండర్సన్-సచిన్ టెండూల్కర్ సిరీస్‌లో చివరిదైన ఐదో టెస్టుకు ముందు బుమ్రాను బీసీసీఐ రిలీజ్ చేసింది. ఇంగ్లండ్ పర్యటనలో తొలి టెస్ట్ ఆడిన బుమ్రాకు రెండో టెస్టులో విశ్రాంతి ఇచ్చారు. అనంతరం మూడు, నాలుగు టెస్టులకు అందుబాటులో ఉన్నాడు. ఓవల్ వేదికగా జరిగిన ఐదో టెస్టుకు దూరంగా ఉన్నాడు. ఈ టెస్ట్ సిరీస్‌లో బుమ్రా మొత్తం 119.4 ఓవర్లు బౌలింగ్ చేసి రెండుసార్లు ఐదు వికెట్లు పడగొట్టాడు.చాలాకాలం తర్వాత టీ20లోకి బుమ్రా.చాలాకాలం తర్వాత టీ20 ఫార్మాట్‌లో కనిపించనున్నాడు. టీ20ల్లో ఎక్కువగా ఓవర్లు స్పెల్స్ వేయాల్సిన అవసరం ఉండదు. దాంతో ఏ మ్యాచ్‌లో విశ్రాంతి ఇవ్వాలో నిర్ణయించుకునే అవకాశం కూడా టీమ్ మేనేజ్‌మెంట్‌కు ఉంటుంది. ఆసియా కప్ ప్రారంభానికి, చివరి మ్యాచ్ ఆడిన మ్యాచ్‌కు మధ్య బుమ్రాకు 40 రోజుల విరామం ఉంటుంది. గతేడాది టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో బుమ్రా భారత్ తరపున చివరి మ్యాచ్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై భారత్ ఏడు పరుగుల తేడాతో గెలిచింది. ఆ మ్యాచ్‌లో మిస్టరీ బౌలర్ 18 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. ముందస్తుగానే యూఏఈకి భారత్..ఆసియా కప్ కోసం భారత జట్టు త్వరలోనే యూఏఈ చేరుకోనున్నది. జట్టులోని చాలా మంది ఆటగాళ్లు ఎలాంటి ప్రాక్టీస్ మ్యాచ్ లేకుండానే ఆసియాకప్‌కి వెళ్లబోతున్నారు. దాంతో బెంగళూరులో స్వల్పకాలిక శిబిరం ఏర్పాటు చేయాలకుంటున్నారా? అని బీసీసీఐ టీమ్ మేనేజమెంట్‌ను కోరింది. అయితే, ఆటగాళ్లు పరిస్థితులకు అలవాటు పడటానికి కొంచెం ముందుగానే యుఏఈ చేరుకోవడం మంచిదని జట్టు యాజమాన్యం భావిస్తోంది. శిబిరాన్ని ఏర్పాటు చేయడానికి బదులుగా, టోర్నమెంట్ ప్రారంభానికి ముందు వారు మంచి ప్రాక్టీస్ చేయగలిగితే జట్టు మూడు-నాలుగు రోజుల ముందుగానే యూఈకి వెళ్తుందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# గాయాలపై గైడ్‌లైన్స్.. తీవ్రంగా గాయపడితేనే ప్లేయర్ మార్పు

**దేశవాళీ క్రికెట్ మ్యాచ్‌ల్లో అమల్లోకి**

**షార్ట్ రన్, రిటైర్డ్ ఔట్‌లోనూ మార్పులు**

**బీసీసీఐ కొత్త మార్గదర్శకాలు విడుదల**



**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) మార్పులకు శ్రీకారం చుట్టింది. రానున్న దేశవాళీ క్రికెట్ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. ముఖ్యంగా ప్లేయర్ల గాయాలు, షార్ట్ రన్, రిటైర్డ్ ఔట్‌లపై స్పష్టమైన గైడ్‌లైన్స్‌ను శనివారం విడుదల చేసింది. ఇటీవల అండర్సన్-టెండూల్కర్ టెస్టు సిరీస్‌లో టీమ్ఇండియా వికెట్‌కీపర్ రిషబ్ పంత్, ఇంగ్లండ్ పేసర్ క్రిస్ వోక్స్ తీవ్ర గాయాల నేపథ్యంలో బోర్డు కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. 'సీరియస్ ఇంజ్యూరీ రిప్లేస్‌మెంట్' పేరిట తీసుకొచ్చిన కొత్త నిబంధన ప్రకారం మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఎవరైనా ప్లేయర్ తీవ్రంగా గాయపడితే ఆ స్థానాన్ని వేరే ప్లేయర్‌తో భర్తీ చేసే అవకాశం ఉంటుంది. దీనికి సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు తీసుకొచ్చింది. అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న అంపైర్ల సెమినార్‌లో తాజాగా తీసుకొచ్చిన నిబంధనలను బోర్డు వివరించింది. అయితే పరిమిత ఓవర్ల ఫార్మాట్ అయిన సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీ, విజయ్ హజారే వన్డే టోర్నీల్లో కాకుండా రెండు, మూడు రోజులు జరిగే టోర్నీల్లో ఈ నిబంధనలను అమల్లోకి తీసుకురానుంది. దీనికి తోడు రానున్న ఐపీఎల్ సీజన్‌లో ఈ నిబంధనలను అమలు చేస్తారా అన్నది తేలాల్సి ఉంది. ఈనెల 28 నుంచి దులీప్ ట్రోఫీతో దేశవాళీ సీజన్‌కు తెరలేవనుంది. ఈ నేపథ్యంలో కొత్త గైడ్‌లైన్స్ సర్వత్రా ఆసక్తి నెలకొన్నది.ప్లేయర్ మార్పు ఇలా:బీసీసీఐ కొత్తగా తీసుకొచ్చిన 'సీరియస్ ఇంజ్యూరీ రిప్లేస్‌మెంట్' నిబంధన ప్రకారం పరిమిత ఓవర్ల ఫార్మాట్‌కు కాకుండా రెండు లేదా అంతకంటే ఎక్కువ రోజులు జరిగే మ్యాచ్‌లకే వర్తిస్తుంది. మ్యాచ్ జరుగుతున్న సమయంలో ప్లేయర్ మైదానంలోనే గాయపడాలి. ఎముక విరుగడం, తీవ్రంగా బెణకడం, బోన్ డిస్‌లొకేషన్ లాంటి గాయం తీవ్రత పైనే ప్లేయర్ మార్పు అనేది ఆధారపడి ఉంటుంది. సదరు ప్లేయర్‌కు అయిన గాయంతో అతను తదుపరి మ్యాచ్‌కు అందుబాటులో లేకుండా ఉంటేనే ఆ స్థానంలో వేరే ప్లేయర్‌ను అనుమతిస్తారు. గాయపడ్డిన ప్లేయర్ స్థానంలో సరిగా అదే స్కిల్ సెట్ ఉన్న ప్లేయర్‌ను తీసుకొవచ్చు. రిప్లేస్‌మెంట్ కోసం జట్టు మేనేజర్..అంపైర్‌కు లేదా మ్యాచ్ రిఫరీకి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. వైద్యుల సూచనలు అనుసరించి రిఫరీ నిర్ణయం తీసుకుంటాడు. రిప్లేస్‌మెంట్ వచ్చే ప్లేయర్ టాస్ వేసే సమయంలో సబ్‌స్టిట్యూట్ ప్లేయర్ల జాబితా నుంచి మాత్రమే ఉండాలి. ఒకవేళ వికెట్‌కీపర్ గాయపడితే మాత్రం ఇందుకు మినహాయింపు ఉంటుంది.రిటైర్ అయితే ఔటే:బీసీసీఐ కొత్త మార్గదర్శకాల ప్రకారం బ్యాటర్ గాయం లేదా అనారోగ్య కారణాలతో కాకుండా వేరే విధంగా రిటైర్ అయితే ఇప్పటి నుంచి దాన్ని ఔట్‌గా పరిగణిస్తారు. సదరు బ్యాటర్‌కు తిరిగి బ్యాటింగ్ చేసే అవకాశమివ్వరు. ఈ నిబంధన వల్ల మ్యాచ్ మధ్యలో రిటైర్ కావడం వలన ప్రత్యర్థి జట్టును ఇబ్బంది పెట్టే దానికి దీంతో ఫుల్‌స్టాప్ పడనుంది.షార్ట్రన్‌లో మార్పులు:మ్యాచ్‌లో బ్యాటర్ పరుగు తీసే క్రమంలో ఉద్దేశపూర్వకంగా క్రీజును సరిగ్గా తాకకుండా పరుగు తీస్తే దాన్ని ఇప్పటి నుంచి పరిగణనలోకి తీసుకోరు. కొత్త నిబంధన ప్రకారం బ్యాటర్ చీటింగ్ చేసినట్లు భావిస్తే..ఫీల్డింగ్ టీమ్ కెప్టెన్ చెప్పిన దాన్ని అనుసరించి తర్వాత బంతికి స్ట్రయిక్ మారాల్సి ఉంటుంది. మరోవైపు ఒక వేళ బ్యాటర్ పరుగు మధ్యలోనే ఆపేస్తే అది ఉద్దేశపూర్వక తప్పిదం కాదని భావిస్తే..ఈ నిబంధన వర్తించదు.

# హోరాహోరీగా వాలీబాల్ లీగ్




హైదరాబాద్, ఆట ప్రతినిధి: హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ వర్సిటీ వాలీబాల్ లీగ్ క్వాలిఫయర్ పోటీలు హోరాహోరీగా సాగాయి. శనివారం యూసుఫ్‌గూడ ఇండోర్ స్టేడియంలో జరిగిన క్వాలిఫయర్స్‌లో 32 బాలుర, 24 బాలికల జట్లు పోటీపడ్డాయి. ఇందులో గెలిచిన 12 బాలుర, 8 బాలికల జట్లు ప్రధాన పోటీలకు అర్హత సాధించాయి. ఈనెల 22 నుంచి 24 వరకు ఈ స్కూల్ లీగ్ జరుగనుంది. క్వాలిఫయర్స్ ముగింపు వేడుకల్లో హైదరాబాద్ బ్లాకహాక్స్ యజమాని అభిషేక్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఒకప్పుడు జాతీయ వాలీబాల్ జట్టులో తెలుగు ప్లేయర్లు ఎక్కువగా ఉండేవారు. కానీ ఇప్పుడు ఆ సంఖ్య చాలా తగ్గింది. పాఠశాల స్థాయి నుంచే ప్రతిభావంతులను గుర్తించి జాతీయ స్థాయిలో సత్తాచాటే లక్ష్యంతో ఈ లీగ్‌ను మొదలుపెట్టాం. హైదరాబాద్‌కు త్వరలో మీరు ఆడుతారన్న నమ్మకం నాకు కల్గింది' అని అన్నారు.

# బాబర్, రిజ్వాన్‌పై వేటు పాక్ సారథిగా సల్మాన్ అఘా




ఫామ్‌లేమితో తంటాలు పడుతున్న పాకిస్థాన్ స్టార్ ఆటగాళ్లపై వేటు పడింది. ఆసియాకప్ కోసం ఆ దేశ క్రికెట్ బోర్డు ప్రకటించిన స్క్వాడ్‌లో మాజీ సారథులు బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్‌లకు చోటు దక్కలేదు. మెగా టోర్నీకి సమయం దగ్గరపడుతుండడంతో ఆదివారం సెలెక్టర్లు 17 మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేశారు. టీ20 ఫార్మాట్‌లో జరుగబోయే ఈ ఎడిషన్‌కు సల్మాన్ అఘా కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.సీనియర్లు బాబర్, రిజ్వాన్ బదులు ఫఖర్ జమాన్ సయీం ఆయూబ్, సహిబ్జదా ఫర్హాన్‌లు టాపార్డర్‌లో ఆడనున్నారు. ఇక పేస్ బౌలింగ్ యూనిట్‌ను షాహీన్ అఫ్రిది, హ్యారిస్ రవుఫ్, స్పిన్ దళానికి మహమ్మద్ నవాజ్ నడిపించనున్నారు. ఆసియా కప్ కంటే ముందు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ గడ్డపై జరుగబోయే ముక్కోణపు సిరీస్‌లో పాక్ ఇదే స్క్వాడ్‌తో బరిలోకి దిగనుంది. ఆగస్టు 29న మొదలయ్యే ఈ టోర్నీలో ఆతిథ్య యూఏఈ, పాక్‌తో పాటు అఫ్గనిస్థాన్ పోటీపడనుంది. యూఏఈ గడ్డ మీద సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో చిరకాల ప్రత్యర్థులు సెప్టెంబర్ 14న దుబాయ్ వేదికగా తలపడనున్నాయి. ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్‌ను దృష్టిలో ఉంచుకొని స్క్వాడ్‌లో భారీ మార్పులు చేసింది పాకిస్థాన్ బోర్డు. టీ20 వరల్డ్ కప్ నుంచి వరుసగా విఫలమవుతున్న సీనియర్లు బాబర్ ఆజం, మహమ్మద్ రిజ్వాన్‌లను పక్కన పెట్టేసింది. నిలకడగా రాణిస్తున్న కుర్రాళ్లను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆసియా కప్ స్క్వాడ్‌లోకి తీసుకుంది.పాకిస్థాన్ స్క్వాడ్ : సహిబ్జదా ఫర్హాన్, సయీం అయూబ్, ఫఖర్ జమాన్, మొహమ్మద్ హ్యారీస్ (వికెట్ కీపర్), సల్మాన్ అఘా (కెప్టెన్), హసన్ నవాజ్, ఖుష్‌దిల్ షా, ఫహీం అష్రఫ్, హుస్సేన్ తలాట్, మహమ్మద్ నవాజ్, అబ్రార్ అహ్మద్, సూఫీయాన్ మకీం, షాహీన్ అఫ్రీది, హారిస్ రవుఫ్, హసన్ అలీ, మహమ్మద్ వసీం, సల్మాన్ మిర్జా.

# రుణగ్రహీతలకు ఎస్బీఐ షాక్




గృహ రుణాలపై పావు శాతం వడ్డీ పెంపు

న్యూఢిల్లీ, ఆగస్టు 16: దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) రుణ గ్రహీతలకు షాకిచ్చింది. నూతనంగా గృహ రుణాలను తీసుకునేవారికి అధికం భారం మోపుతున్నది. గృహ రుణాలపై వడ్డీరేటును పావు శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. ఈ నిర్ణయం ఈ నెల 1 నుంచి అమలులోకి వచ్చినట్టు పేర్కొంది. బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో రుణ గ్రహీతల జేబులకు మరిన్ని చిల్లులు పడబోతున్నాయి. ప్రస్తుతం బ్యాంక్ గృహ రుణాలపై 7.50 శాతం నుంచి 8.70 శాతంగా ఆఫర్ చేస్తున్నది. గతంలో 7.50 శాతం నుంచి 8.45 శాతంగా ఉన్నది. తక్కువ సిబిల్ స్కోర్ ఉండేవారికి అధిక వడ్డీరేటుకు గృహ రుణాన్ని అందించనున్నది. ఈ వడ్డీరేట్ల పెంపు కొత్తగా తీసుకునే రుణాలకు మాత్రమే వర్తించనున్నదని, పాత వాటికి వర్తించదని బ్యాంక్ స్పష్టంచేసింది.ఆర్బీఐ వడ్డీంచకపోయినప్పటికీ రిజర్వుబ్యాంక్ తన పరపతి సమీక్షలో కీలక వడ్డీరేట్లను యథాతథంగా ఉంచినప్పటికీ ఎస్బీఐ మాత్రం వడ్డీరేట్లను పెంచడం విశేషం. రెపోరేటును 5.55 శాతంగా ఉంచిన విషయం తెలిసిందే. ఎస్బీఐ తీసుకున్న నిర్ణయంతో ఇతర బ్యాంకులు కూడా గృహ రుణాలపై వడ్డీరేట్లను పెంచే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఓవర్‌డ్రాఫ్ట్ ఫెసిలిటీ కలిగిన గృహ రుణంపై వడ్డీరేటు 7.75 శాతం నుంచి 8.95 శాతంగా వసూలు చేస్తున్నది. అలాగే టాప్-అప్ రుణాలపై బ్యాంక్ 8 శాతం నుంచి 10.75 శాతం చొప్పున వడ్డీని వసూలు చేస్తున్నది.ఉదాహరణకు 20 ఏండ్ల కాలపరిమితితో రూ.30 లక్షల గృహ రుణం తీసుకునేవారు 8.45 శాతం వార్షిక వడ్డీతో రూ.25,830 ఈఎంఐలు చెల్లించాల్సి ఉంటుంది. కానీ వడ్డీరేటు 8.70 శాతానికి పెంచడంతో ఈఎంఐ రూ.26,278కి చెల్లించాల్సివుంటుంది. అంటే నెలకు రూ.450 అదనంగా చెల్లించాల్సివుంటుంది. అంటే మొత్తం గృహ రుణంపై లక్ష రూపాయలు చెల్లించాలి. తక్కువ స్థాయి రుణాలతోపాటు రూ.50 లక్షలకు పైగా రుణాలు తీసుకున్న వారికి కూడా భారం పడనున్నది.యూనియన్ బ్యాంక్ కూడా..మరో ప్రభుత్వరంగ సంస్థ యూనియన్ బ్యాంక్ కూడా గృహ రుణాలపై వడ్డీరేటును పది బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో గతంలో 7.35 శాతంగా ఉన్న గృహ రుణాలపై వడ్డీరేటు 7.45 శాతానికి ఎగబాకింది.ఎంసీఎల్ఆర్‌ని తగ్గించిన పలు బ్యాంకులుఎస్బీఐ మరో కీలక నిర్ణయం తీసుకున్నది. ఒకవైపు గృహ రుణాలపై వడ్డీరేట్లను పెంచిన బ్యాంక్..మరోవైపు మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండింగ్ బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)తో అనుసంధానమైన రుణాలపై వడ్డీరేట్లను 5 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఈ నూతన రేట్లు శుక్రవారం నుంచి అమలులోకి వచ్చాయని పేర్కొంది. దీంతో ఒక్కరోజు, నెల కాలపరిమితి కలిగిన రుణాలపై వడ్డీరేటు 7.95 శాతం నుంచి 7.90 శాతానికి దించింది. అలాగే నెల రోజుల రుణాలపై వడ్డీరేటు 8.8 శాతం నుంచి 8.75 శాతానికి దించిన బ్యాంక్..రెండేండ్లు, మూడేండ్ల రుణాలపై రేటును 8.85 శాతం నుంచి 8.80 శాతానికి తగ్గించింది.ఎస్బీఐతోపాటు బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ), ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్(ఐవోబీ) కూడా ఎంసీఎల్ఆర్‌ని 35 బేసిస్ పాయింట్ల వరకు కోత పెట్టింది. దీంట్లో బీవోబీ ఎంసీఎల్ఆర్‌ని 35 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. దీంతో నెల రోజుల రుణాలపై వడ్డీరేటు 8.3 శాతం నుంచి 7.95 శాతానికి దించిన బ్యాంక్..ఆరు నెలల రుణాలపై రేటు 8.75 శాతం నుంచి 8.65 శాతానికి, ఏడాది రుణాలపై రేటును 8.8 శాతానికి తగ్గించింది. అంతకుముందు ఇది 8.9 శాతంగా ఉన్నది. అలాగే ఒక్కరోజు, మూడు నెలల రుణాలపై రేటును 15 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో రుణ రేటు 7.95 శాతానికి దిగొచ్చింది. దీంతోపాటు ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ కూడా ఎంసీఎల్ఆర్‌ని 10 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. ఏడాది రుణాలపై వడ్డీరేటును 8.9 శాతానికి, ఆరు నెలల రుణాలపై రేటును 8.70 శాతానికి తగ్గించింది.అలాగే నెల రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని 8.3 శాతానికి, మూడు నెలల రుణాలపై రేటును 8.45 శాతానికి తగ్గించింది. మరో ప్రభుత్వరంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా ఏడాది కాలపరిమితి కలిగిన రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని 10 బేసిస్ పాయింట్లు కోత పెట్టడంతో వడ్డీరేటు 8.90 శాతానికి తగ్గింది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి జూన్ మధ్యకాలంలో రిజర్వుబ్యాంక్ రెపోరేటును 100 బేసిస్ పాయింట్లు తగ్గించిన నేపథ్యంలో ఈ ప్రయోజనాన్ని రుణ గ్రహీతలకు అందించాలనే ఉద్దేశంతో బ్యాంకులు ఈ నిర్ణయం తీసుకున్నాయి.

# తగ్గనున్న బీమా ప్రీమియం జీఎస్టీని తగ్గించేయోచనలో కేంద్రం




న్యూఢిల్లీ, : జీఎస్టీ రేట్లను తగ్గిస్తూ కేంద్ర సర్కార్ తీసుకున్న కీలక నిర్ణయం సామాన్యులకు సైతం భారీ ఊరట లభించబోతున్నది. ఈ నిర్ణయంతో పలు రకాల ఉత్పత్తుల ధరలు తగ్గనుండటంతోపాటు బీమా పాలసీల ధరలు కూడా తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై 18 శాతం జీఎస్టీని వసూలు చేస్తున్న నరేంద్ర మోదీ సర్కార్..దీనిని 5 శాతానికి కుదించేయోచనలో ఉన్నది. దీంతో ఈ రెండు రకాల పాలసీలు తీసుకున్నవారికి ఆర్థిక ప్రయోజనాలు కలుగడంతోపాటు బీమా ప్రీమియం చెల్లింపులు తగ్గనున్నాయి.బీమా ప్రీమియంలపై విధిస్తున్న జీఎస్టీని తగ్గిం చాలని బీమా నియంత్రణ మండలి ఐఆర్‌డీఏఐ ఇప్పటికే పలుమార్లు కేంద్రానికి సూచించిన విషయం తెలిసిందే. 2047 నాటికి భారతీయులందరికి బీమా ఉండాలనే నినాదంతో ముందుకుసాగుతున్న ఐఆర్‌డీఏఐ.. ఈ జీఎస్టీ తగ్గింపు కొంతలో కొంత మేలు చేయనున్నది. బీమా ప్రీమియంపై జీఎస్టీని 18 శాతం నుంచి 12 శాతానికి తగ్గిం చాలని సూచించింది.తగ్గిన బీమా వినిమ యంబీమా పరిధిని మరింత విస్తరించడానికి కేంద్ర ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు చేస్తున్న ప్రయోజనాలు బెడిసికొడుతున్నాయి. గతంలో నాలుగు శాతంగా ఉన్న బీమా వినిమయం 2023-24 ఆర్థిక సంవత్సరంలో 3.7 శాతానికి పరిమితమైంది. దీంట్లో నాన్-లైఫ్ వినిమయం ఒక్క శాతంగా ఉండగా, లైఫ్ ఇన్సూరెన్స్‌లు 3 శాతంగా నమోదయ్యాయి. 2019-20 ఆర్థిక సంవత్సరంలో రూ.2, 101 కోట్ల జీఎస్టీని వసూలు చేసిన బీమా సంస్థలు..2023-24 నాటికి రూ.16,398 కోట్ల ఆదాయాన్ని వసూలు చేశాయి.

# కరిగిపోయిన విదేశీ నిల్వలు




న్యూఢిల్లీ, : విదేశీ నిల్వలు క్రమంగా కరిగిపోతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో మన కరెన్సీ బలహీనపడటంతో గతవారాంతం నాటికి విదేశీ మారకం నిల్వలు 9.3 బిలియన్ డాలర్లు తరిగిపోయాయని రిజర్వు బ్యాంక్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. దీంతో విదేశీ నిల్వలు 689 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అయినప్పటికీ దేశీయ 11 నెలల దిగుమతు లకు సరిపడా విదేశీ నిల్వలు ఉన్నాయి. విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తుల విలువ తరిగి పోవడం ఇందుకు కారణమని తన వారాంతపు సమీక్షలో వెల్లడించింది. విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న విలువ 581.607 బిలియన్ డాలర్లకు తగ్గాయి. అలాగే గోల్డ్ రిజర్వులు 1.706 బిలియన్ డాలర్లు కరిగిపోయి 83.99 8 బిలియన్ డాలర్లకు పరిమితమం అయ్యాయి.

# ఇన్వెస్టర్లకు అలర్ట్ వచ్చే వారం రానున్న ఐపీఓలు ఇవే




దేశీయ స్టాక్ మార్కెట్లో మళ్లీ ఐపీఓల వీక్ రానే వచ్చింది. ఈసారి ఆగస్టు 18 నుంచి ప్రారంభమయ్యే వారంలో మార్కెట్‌లో చాలా కార్యకలాపాలు ఉంటాయి. ఎందుకంటే కొత్తగా 8లు రానున్నాయి. వీటిలో 5 మెయిన్‌బోర్డ్, 3 విభాగం నుంచి వస్తాయి. అలాగే మరో 6 కంపెనీలు స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ కానున్నాయి. వీటిలో 2 మెయిన్‌బోర్డ్, 4 విభాగంఉన్నాయి. ఆ కంపెనీల విశేషాలేంటో ఇక్కడ తెలుసుకుందాం

మల్కాజిగిరి | Volume : 1 Issue No : 75 | Monday,august,18,2025

సోమవారం, ఆగస్టు 18, 2025 | నమస్తే భారత్ తెలుగు దినపత్రిక NAMASTHE BHARAT TELUGU DAILY




# చిరంజీవి కార్మికులతో మాట్లాడతా అన్నారు: నిర్మాత



హైదరాబాద్: ఫిల్మ్ ఫెడరేషన్ సమ్మె కారణంగా గత కొద్ది రోజులుగా తెలుగు సినీ పరిశ్రమ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. పలు సినిమాల షూటింగ్‌లు ఆగిపోయాయి. పలు సార్లు తెలుగు సినిమా నిర్మాతలు, కార్మికుల మధ్య చర్చలు జరిగినా అవి సఫలం కాలేదు. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి రంగంలోకి దిగుతున్నట్టు వార్తలు వచ్చాయి. తాజాగా తెలుగు సినిమా నిర్మాత సి.కల్యాణ్ , పలు ఇతర ప్రముఖులు చిరంజీవిని కలిసి సమస్యను వివరించారు. చిరంజీవి గారిని కలిశాము. ఈ సమస్య సాల్వ్ కావాలని చిరంజీవి మాతో ఫాలో అప్ చేస్తూనే ఉన్నారు. నిర్మాతలు కూడా చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. ముఖ్యంగా చిన్న నిర్మాతలు బాగా సఫర్ అవుతున్నారు. రేపు ఫెడరేషన్ వారు చిరంజీవి గారిని కలవబోతున్నారు. తన వంతుగా కార్మికులతో మాట్లాడాతానని చిరంజీవి హామీనిచ్చారు. ఈ సమస్య పరిష్కారానికి ఛాంబర్ ప్రెసిడెంట్ భరత్ కూడా కృషి చేస్తున్నార'ని నిర్మాత సి.కల్యాణ్ తెలిపారు.తాను ఛాంబర్‌కు కౌన్సిల్ ఫెడరేషన్ దూతగా ఉన్నానని కల్యాణ్ పేర్కొన్నారు. తనకున్న అనుభవంతో ప్రాక్టికల్ సమస్యలను చిరంజీవికి వివరించానని చెప్పారు. చిరంజీవి గారు పెద్ద మనిషిగా, ఇరు వర్గాలకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో ఉన్నారని కల్యాణ్ తెలిపారు. వర్కర్స్‌ను నిర్మాతలు కలిసి కన్విన్స్ చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. లేబర్ కమీషనర్ రికార్డ్ రూల్స్ ప్రకారం సినిమాలకు వర్క్ చేయలేమని, త్వరలోనే ఈ సమస్య పరిష్కారమవుతుందని నమ్ముతున్నానని కల్యాణ్ తెలిపారు.

# నేనొక్కడిని మాత్రమే బాధ్యత వహించను సికిందర్ ఫెయిల్యూర్‌పై మురుగదాస్ షాకింగ్ కామెంట్స్






ఏఆర్ మురుగదాస్, సల్మాన్ ఖాన్ కాంబోలో వచ్చిన చిత్రం సికిందర్. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఢీలా పడిపోయింది. ప్రస్తుతం శివకార్తికేయన్ హీరోగా నటిస్తోన్న మదరాసి చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నాడు ఏఆర్ మురుగదాస్. ఈ మూవీతో ఎలాగైనా బ్రేక్ అందుకోవాలని చూస్తున్న మురుగదాస్ ప్రస్తుతం ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నాడు. కాగా సికిందర్ సినిమా ఫెయిల్యూర్‌పై ఆసక్తికర కామెంట్స్ చేశాడు మురుగదాస్.సికిందర్ గురించి మాట్లాడుతూ.. కథామూలం నాకు చాలా దగ్గరగా ఉంటుంది. సికిందర్ చాలా మంచికథ. సాధారణంగా మనం రిలేషన్‌షిప్స్‌కు అంతగా విలువ ఇవ్వం. కానీ మన స్నేహితుల్లో ఒకడు కనిపించకపోతే.. ఏం జరిగి ఉంటుందని ఆలోచించడం మొదలు పెడతాం. అదేవిధంగా భార్య చనిపోయిన తర్వాత చాలా విషయాలు పూర్తిగా మారిపోతాయి. మన గ్రామమంతా కుటుంబంలా మారిపోతుంది. సినిమా గురించి నేను ఆలోచించిన విధానం వేరు.. కానీ సినిమా ఎలా రెడీ అయిందనేది పూర్తిగా భిన్నమైంది. నేను సరిగా చూపించలేకపోయా.. సినిమా గురించి నేను ఆలోచించినసినిమా ఫెయిల్యూర్‌కు నేనొక్కడినే బాధ్యుడిని కాదన్నాడు.అయితే గజినీ లాంటి సక్సెస్‌ఫుల్ సినిమాకు ఇలాంటి అభిప్రాయం వ్యక్తం చేస్తారా..? అని అడుగగా.. గజినీ రీమేక్ సినిమా. అమీర్‌ఖాన్‌తో చాలా సంతోషంగా ఉన్నాను. నేను ఇప్పటికే ఆ సినిమా మీద పనిచేశాను. నేను ఏదైనా చేస్తే ప్రేక్షకులు దానిని తిరస్కరిస్తే నేను అర్థం చేసుకుంటా. కానీ ఒకవేళ నేను కోరుకున్నది జరుగకపోతే అది నన్ను ప్రభావితం చేయదంటూ చెప్పుకొచ్చాడు.

# పవన్ కళ్యాణ్ రాజకీయ తుపాను రజనీకాంత్ ప్రశంసల వర్షం



సూపర్ స్టార్ రజనీకాంత్ సినీ రంగ ప్రవేశం చేసి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేశారు. "తరాలు మారినా.. రజనీకాంత్ అంటే సినీ ప్రియుల్లో అద్భుతమైన ఆసక్తి, ఉత్సాహం అలాగే కొనసాగుతూనే ఉంది. అతను తన నటనతో, స్టైల్‌తో, ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేసుకున్నాడు" అంటూ పవన్ పేర్కొన్నారు. తమిళనాడులోని చెన్నైలో రజనీకాంత్ సినిమా రిలీజ్ సమయంలో థియేటర్లలో ఉండే ఉత్సాహాన్ని ఎన్నోసార్లు చూశానని పవన్ గుర్తు చేసుకున్నారు. "వెండి తెరపై 'సూపర్ స్టార్ రజనీ' అని టైటిల్ వేయగానే ప్రేక్షకుల్లో ఉప్పొంగే ఉత్సాహం చూడదగ్గది" అని చెప్పారు. ప్రతినాయకుడిగా కెరీర్ ప్రారంభించిన రజనీకాంత్, కథానాయకుడిగా అగ్రస్థానాన్ని సాధించారని, నటనలో తనదైన ప్రత్యేకతను చూపించి ఎంతోమంది నటులకు ఆదర్శంగా నిలిచారని పవన్ కల్యాణ్ కొనియాడారు. నడకలో, సంభాషణల్లో, హావభావాల్లో ఉన్న వైవిధ్యం, ఆయన ప్రత్యేకతగా అభివర్ణించారు. రజనీకాంత్ నటుడిగా మాత్రమే కాదు, మహావతార్ బాబాజీ భక్తుడిగా, ఆధ్యాత్మిక సాధనలో ముందుండే వ్యక్తిగా తనకెంతో గౌరవంగా భావిస్తున్నానని పవన్ అన్నారు. యోగా, ధ్యానం వంటి ఆధ్యాత్మిక పంథాలో ఆయన చూపే ఆసక్తి చాలామందికి ప్రేరణగా నిలుస్తోందని పేర్కొన్నారు.సినీ రంగంలో 50 సంవత్సరాలు పూర్తిచేసుకున్న రజనీకాంత్ మరిన్ని విభిన్న పాత్రలతో అభిమానులను అలరించాలని కోరుకుంటున్నాను. ఆయురారోగ్యాలతో, ఆనందంగా, సంతోషంగా జీవితాన్ని గడపాలని భగవంతుని ప్రార్థిస్తున్నా ను" అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. దీనికి రజనీకాంత్ స్పందిస్తూ..ప్రత్యేకతగా ఏపీ ఉప ముఖ్యమంత్రి, నా సోదరుడు, పొలిటికల్ తుపాను పవన్ కళ్యాణ్‌కి నా ధన్యవాదాలు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరకుంటున్నాను అని ట్వీట్ చేశారు. ఇక ఈ ట్వీట్‌కి పవన్ కళ్యాణ్ స్పందిం చారు. నా పెద్ద సోదరుడు , గౌరవనీయులైన రజనీకాంత్ సర్.. మీ మాటలు నాకెంతో ఆనందాన్ని కలిగించాయి. మీకు నా హృద యపూర్వక ధన్యవాదాలు . మీరు గొప్ప విజ యాలు సాధించాలి. ఆరోగ్యంతో ముందుకు సాగాలని మనసారా కోరుకుంటున్నాను అని పవన్ అన్నారు

# మీనాక్షి ఇంట్రెస్టింగ్ కామెంట్ ఉదయం ముద్దు పెట్టుకున్నట్టు, రాత్రి అక్కడ ఉన్నట్టు అనిపించింది.




టాలీవుడ్‌లో స్టార్‌డమ్‌ను సొంతం చేసుకున్న కథానాయికల్లో మీనాక్షీ చౌదరీ పేరు ముందు వరుసలో ఉంది. అతి తక్కువ కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీ%ౌ% దక్షిణాది ఇండస్ట్రీలలో 'లక్కీ ఛార్మ్'గా మారిపోయింది. ఇండస్ట్రీలో అడుగుపెట్టి ఐదేళ్లే అయినా, మీనాక్షీ చౌదరీ పేరు ఇప్పుడు టాప్ హీరోయిన్‌ల సరసన వినిపిస్తోంది. మొదట అక్కినేని సుశాంత్‌తో చేసిన 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' సినిమాతో తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత రవితేజతో కలిసి 'ఖిలాడీ' లో నటించింది. ఈ రెండు సినిమాలు కమర్షియల్‌గా ఫలించకపోయినా, ఆమె నటనకు మాత్రం మంచి గుర్తింపు వచ్చింది.అయితే ఆ తర్వాత చేసిన సినిమాలు ఆమెను అగ్రనాయికల సరసన నిలబెట్టాయి. లక్కీ భాస్కర్ సినిమాలో 'సుమతి' పాత్రలో నటించి మెప్పించింది. సినిమా భారీ హిట్ కాకపోయినా, మీనాక్షీకి మాత్రం అది మైలు రాయి లాంటిది అని చెప్పాలి. ఆ తర్వాత గుంటూరు కారం, విజయ్ తలపతి నటించిన గోట్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలతో వరుసగా మూడు భారీ విజయాలు సాధించింది.లక్కీ భాస్కర్ ?100 కోట్లు రాబట్టగా, గోట్ ?450 కోట్లు, సంక్రాంతికి వస్తున్నాం ?300 కోట్లుకి పైగానే వసూళ్లు రాబట్టింది. మొత్తానికి మీనాక్షి నటించిన ఈ మూడు సినిమాలు దాదాపు 800 కోట్లకి పైగా కలెక్ట్ చేయడం విశేషం. ఇక మీనాక్షి ఇటీవల తన పేరులో చిన్న మార్పు చేసింది. ఇంగ్లీష్‌లో '%వీవవఋఎంష్త్రఱ%'గా ఉండే పేరులో, అదనంగా ఒకజోడించి గా మార్చుకుంది. ఈ మార్పు వెనుక కారణం కెరీర్ లో ఎదగడం కోసమా లేకుంటే ఆధ్యాత్మిక విశ్వాసమా? లేక న్యూమరాలజీ ప్రభావమా అన్నది స్పష్టంగా తెలియదు.ఆ మధ్య వరసగా సినిమాలు చేసిన మీనాక్షి చౌదరి.. కొన్ని నెలలుగా సందడి చేయడం లేదు. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత ఈమె సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చినట్టు కనిపిస్తుంది. ప్రస్తుతం నాగ చైతన్య, కార్తిక్ దండు సినిమాతో పాటు.. అనగనగా ఒకరాజులో చిత్రంలో నటిస్తుంది మీనాక్షి. ఈ గ్యాప్‌లో సోషల్ మీడియాలో అదిరిపోయే హాట్ షో చేస్తూ నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటుంది. అయితే ఈ భామ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. ఉదయం సూర్యుడిని ముద్దు పెట్టుకున్నట్టు, సాయంత్రం నక్షత్రాల మధ్య ఉన్నట్టు అనిపించిందని మీనాక్షి కామెంట్ చేసింది.

# కొడుకుని హీరోగా ఎప్పుడు లాంచ్ చేస్తారు



బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ ఇటీవల కింగ్ సినిమా షూటింగ్‌లో గాయపడి ప్రస్తుతం రెస్ట్ తీసుకుంటున్న విషయం తెలిసిందే. కొన్నిరోజులుగా షూటింగ్ లేకా ఇంట్లో ఫ్యామిలీతో గడుపుతున్న షారుఖ్ తాజాగా అభిమానులతో ముచ్చటించడానికి ఎక్స్ వేదికగా ఆస్క్‌షారుఖ్ అనే లైవ్ సెషన్ పెట్టాడు. ఇందులో షారుఖ్ అభిమానులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పడంతో పాటు తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్‌లకు సంబంధించి అప్‌డేట్‌లను పంచుకున్నాడు.ఒక అభిమాని షారుఖ్‌ని అడుగుతూ.. సర్ మీ కొడుకు ఆర్యన్‌ని హీరోగా ఎప్పుడు లాంచ్ చేస్తారు? అతడిని సూపర్‌హీరోగా చూడాలని ఉంది అంటూ అడుగగా.. షారుఖ్ సమాధానమిస్తూ.. అతడు దర్శకుడు అవ్వాలి అనుకుంటున్నాడు. 'బాస్టర్డ్స్ఆఫ్ బాలీవుడ్')తో అతడు దర్శకుడిగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆర్యన్‌ని దర్శకుడిగా చూసినప్పుడు మీ ప్రేమను పంచండి.. ఇప్పుడే నా ఇంట్లో కాంపిటిషన్ అవసరం లేదు అంటూ షారుఖ్ నవ్వులు పూయించాడు.మరో అభిమాని అడుగుతూ.. జిమ్‌లో గాయపడటం మిమ్మల్ని ఎక్కువ బాధ పెడుతుందా లేక ట్విట్టర్ లో ట్రోల్స్ చదవడం ఎక్కువ బాధ పెడుతుందా? అంటూ అడుగగా.. షారుఖ్ సమాధానమిస్తూ.. డంబెల్స్, యాక్షన్ నా ఎముకలు విరగ్గొట్టగలవు%ౌ% కానీ విమర్శలు నన్ను బాధపెట్టలేవు. ఎందుకంటే నేను నా మనసులోని సంగీతాన్ని వినడంలో చాలా బిజీగా ఉన్నాను. అంటూ షారుఖ్ తెలిపాడు.ఇటీవల నేషనల్ అవార్డు రావడంపై మీ ఫీలింగ్ ఎలా ఉందని మరో అభిమాని అడుగగా.. షారుఖ్ సమాధానమిస్తూ.. నాకు చాలా ఆనందంగా ఉంది. నేను ఈ దేశానికి రాజులా భావిస్తున్నాను. అవార్డు వచ్చాక ఎంతో గౌరవం పెరిగింది., అలాగే మరింత కష్టపడి, రాణించాలనే బాధ్యత కూడా పెరిగిందంటూ షారుఖ్ చెప్పుకోచ్చాడు. బాలీవుడ్ అగ్ర నటుడు షారుఖ్ ఖాన్ ఇటీవల ఒక సినిమా షూటింగ్‌లో గాయపడి ప్రస్తుతం రెస్ట్ తీసుకుంటున్న విషయం తెలిసిందే. కొన్నిరోజులుగా షూటింగ్ లేకా ఇంట్లో ఫ్యామిలీతో గడుపుతున్న షారుఖ్ తాజాగా అభిమానులతో ముచ్చటించడానికి ఎక్స్ వేదికగా ఆస్క్‌షారుఖ్ అనే లైవ్ సెషన్ పెట్టాడు. ఇందులో షారుఖ్ అభిమానులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పడంతో పాటు తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్‌లకు సంబంధించి అప్‌డేట్‌లను పంచుకున్నాడు. ఈ సెషన్‌లో ఒక అభిమాని అడుగుతూ.. షారుఖ్ సర్ మీరు జ్యోతిష్యం నమ్ముతారా? అని అడుగుతాడు. దీనికి షారుఖ్ బదులిస్తూ.. మీకు రేపు మంచి రోజు అని చెప్పినంత వరకు నమ్ముతాను. మీకు చాలా డబ్బు వస్తుందని చెప్పినంత వరకు నమ్ముతాను. అంటూ షారుఖ్ నవ్వులు పూయించాడు. మరో అభిమాని షారుఖ్‌ని అడుగుతూ.. మీ తదుపరి చిత్రం ఏంటి అని అడుగగా.. కేవలం కింగ్ సినిమా మాత్రవే.వినే ఉంటారు? అంటూ బదులిచ్చాడు.

# న్యూయార్క్ ఇండియా డే పరేడ్‌లో విజయ్ దేవరకొండ




అమెరికాలోని న్యూయార్క్‌లో జరిగిన 43వ వార్షిక ఇండియా డే పరేడ్‌లో యువ కథానాయకుడు విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా పాల్గొన్నాడు. భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో ఇండియా డే పరేడ్ ప్రతియేట జరుగుతుందన్న విషయం తెలిసిందే. ఈ ఏడాది జరిగిన వేడుకలకు విజయ్ ముఖ్య అతిథిగా వచ్చాడు. బ్లాక్ కలర్ డ్రెస్‌లో పరేడ్‌లో పాల్గొన్న విజయ్ అభిమానులను పలకరిస్తూ అభివాదం చేశారు. అనంతరం టైమ్స్ స్క్వేర్‌లో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి విజయ్ హాజరయ్యారు. నారింజ రంగు కుర్తా, తెలుపు పైజామా ధరించి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.ఈ సందర్భ ంగా విజయ్ మాట్లాడుతూ%ౌ% ప్రపంచంలోనే అత్యంత ముఖ్యమైన ప్రదేశంలో మన జాతీయ జెండా రెపరెపలాడటం చూస్తుంటే ఎంతో గర్వంగా ఉందని అన్నారు. అలాగే, దేశానికి దూరంగా ఉన్నప్పటికీ దేశ గొప్పత నానినారింజ రంగు కుర్తా, తెలుప్ను కాపాడుతున్న ప్రవాస భారతీయుల స్ఫూర్తిని కొనియాడారు. ఇక సినిమాల విషయానికొస్తే ఇటీవల గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో వచ్చిన 'కింగ్‌డమ్' చిత్రంతో విజయ్ దేవరకొండ ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకున్నాడు.

# వేతనాల పెంపు ఫిల్మ్ ఫెడరేషన్‌కు లేఖ రాసిన ఫిల్మ్ ఛాంబర్




తెలుగు సినీ పరిశ్రమలో ఉన్న కార్మికుల వేతనాల పెంపునకు సంబంధించి తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నేడు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ మేరకు నాలుగు ప్రధాన షరతులతో కూడిన ఒక లేఖను ఫిల్మ్ ఫెడరేషన్‌కు పంపింది. ఈ ప్రతిపాదనలపై సోమవారం ఫెడరేషన్‌కు చెందిన 24 యూనియన్‌లు సమావేశమై చర్చించనున్నాయి. ఫిల్మ్ ఛాంబర్ పంపిన షరతులు చూసుకుంటే.. ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అంటే 12 గంటల పనిని ఒక కాల్ షీట్‌గా పరిగణించాలని తెలిపింది. అలాగే రెండో ఆదివారం కార్మిక శాఖ ప్రకటించిన సెలవు దినాల్లో మాత్రమే రెట్టింపు వేతనం చెల్లించాలి. 2022 జూలైలో చేసుకున్న ఒప్పందం ప్రకారం, ఫైటర్స్, డాన్సర్స్ కోసం నిర్ణయించిన రేషియోలను 2023 సెప్టెంబర్ నుంచి అమలు చేయడం లేదు. దీనిని తప్పనిసరిగా పాటించాలి. జనరల్ కండిషన్స్ క్లాజ్ 1 ప్రకారం, తమ సినిమా కోసం నైపుణ్యం ఉన్న ఏ వ్యక్తినైనా ఎంపిక చేసుకునే స్వేచ్ఛ నిర్మాతలకు ఉండాలి. ఈ షరతులను అంగీకరిస్తే, కార్మికుల వేతనాలను పెంచడానికి నిర్మాతలుసిద్ధంగాఉన్నారనిఫిల్మ్ ఛాంబర్ తెలిపింది..

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567